# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 186 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | సోమవారం 25 ఆగస్టు 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 186 25-08-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


### ఏపీలో ఉపాధి హామీ పథకం
### పాత బకాయిలు నేడు ఖాతాల్లోకి డబ్బులు



అమరావతి : ఏపీలో 2014-19 మధ్య జరిగిన నరేగా (ఉపాధి హామీ పథకం) పనుల బిల్లులు ఇవాళ విడుదల కానున్నాయి. క్లోజ్ చేసిన 3,54,177 పనులను సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి ఆన్ గోయింగ్ వర్కులుగా మార్పు చేయించారని టీడీపీ తెలిపింది. దీంతో 180కోట్లు చెల్లింపులకు మార్గం ఏర్పడిందని, అందులోంచి 145కోట్లు ఇవాళ కాంట్రాక్టర్లు, కార్మికుల ఖాతాల్లో జమ కానున్నట్లు పేర్కొంది. వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వీటిని నిలిపివేసిందని ఆరోపించింది.



# ఆకాశంలో భారత్‌కు అభేద్య కవచం..

## డీఆర్‌డీవో మరో ఘన విజయం

**ఐఏడీడబ్ల్యూఎస్ తొలి ప్రయోగ పరీక్ష విజయవంతం**

**ఒడిశా తీరంలో పరీక్షను నిర్వహించిన డీఆర్‌డీవో**

**శత్రువుల నుంచి గగనతలానికి బహుళస్థాయి రక్షణ**

**డీఆర్‌డీఓ బృందాన్ని అభినందించిన మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రాన్ని చేర్చింది. దేశ రక్షణ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చే క్రమంలో శనివారం ఒడిశా తీరంలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్

- తరువాయి 2లో..

# ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి భారత్ సిద్ధం

## త్వరలోనే 6జీ : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ మంత్రంతో ఆర్థిక మందగమనాన్ని అధిగమించేందుకు ప్రపంచానికి సహాయపడగల స్థితిలో భారత్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్‌లో మాట్లాడిన మోదీ భారత్ త్వరలో ప్రపంచపు 3వ అతిపెద్ద ఆర్థికశక్తిగా మారి 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించనుందని చెప్పారు. సంస్కరణలు తమ ప్రభుత్వానికి నిబద్ధత, నమ్మకంతో కూడిన విషయమన్న ఆయన దీపావళికి ముందు జీఎస్టీ సంస్కరణలు పూర్తి చేసి ధరలను తగ్గిస్తామన్నారు.**

'పరిశోధనాభివృద్ధిలో పెట్టుబడులకు పెంచాలి. ప్రైవేటు రంగాలు శుద్ధ ఇంధనం, బ్యాటరీ స్టోరేజ్, క్వాంటం టెక్నాలజీలపై దృష్టి పెట్టాలి. త్వరలో ప్రపంచ వృద్ధిలో భారత్ 20 శాతం సహకారం అందిస్తుంది. ఆర్థిక లోటు 4.4శాతానికి తగ్గనుంది. బ్యాంకులు బలంగా ఉన్నాయి. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నాయి. 2014 తర్వాత ఆటోమొబైల్ ఎగుమతులు 50వేల కోట్ల నుంచి1.2 లక్షలకోట్లకు పెరిగాయి. ఇప్పటికే సాధించిన దానితో సంతృప్తి చెందడం నా స్వభావం కాదు. అదే విధానం మన సంస్కరణలకు మార్గనిర్దేశం చేస్తుంది. మనకు సంస్కరణలు ఒత్తిడి, సంక్షోభం వల్ల కలిగేవి కావు. అవి కేవలం నిబద్ధత, నమ్మకంపై ఆధారపడి ఉంటాయి. ఆర్థి వ్యవస్థ ప్రాథమిక అంశాలు బలంగా ఉన్నప్పుడు దాని పునాది బలంగా ఉంటుంది. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి సంపూర్ణ శక్తితో ముందుకు సాగుతోంది. అభివృద్ధికి పునాది ఆత్మనిర్భర భారత్.' అని ఆయన స్పష్టం చేశారు.


### త్వరలోనే 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎగుమతి

మేడ్ ఇన్ ఇండియా 6Gపై మనం వేగంగా పనిచేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. 'సెమీకండక్టర్ తయారీ భారతదేశంలో 50-60 సంవత్సరాల క్రితమే ప్రారంభమై ఉండేది. కానీ అప్పుడు భారత్ ఆ అవకాశాన్ని కోల్పోయింది. తర్వాత చాలా ఏళ్లు అదే కొనసాగింది. ఇప్పుడు మనం ఆ పరిస్థితిని మార్చాం. సెమీకండక్టర్ సంబంధిత కర్మాగారాలు భారత్‌లోకి వస్తున్నాయి. ఈ సంవత్సరం

- తరువాయి 2లో..

# యూరియా, ఎరువుల ధరలు పెంచితే.. కఠిన చర్యలే!

- ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్..
- ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం



అమరావతి ఆగస్టు 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,

- తరువాయి 2లో..

# ముగిసిన సురవరం అంతిమయాత్ర..

## గాంధీ మెడికల్ కళాశాలకు భౌతికకాయం అప్పగింత

హైదరాబాద్ ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



**కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమయాత్ర ముగిసింది. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాల అనంతరం మగ్దూం భవన్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర.. గాంధీ మెడికల్ కళాశాల వరకు కొనసాగింది. మగ్దూం భవన్ వద్ద గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అంతిమయాత్ర ముగిసిన అనంతరం సురవరం భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు ఆయన కుటుంబసభ్యులు అప్పగించారు.**

అంతిమయాత్ర పొడవునా 'కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి అమర్ రహే' అంటూ సీపీఐ కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. అంతిమయాత్రలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

- తరువాయి 2లో..

### ఈ నెల 28 నుంచి 30 వరకు
# జనసేన విస్తృతస్థాయి భేటీలు

విశాఖపట్నం ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




ఈ నెల 28 నుంచి 30 వరకు విశాఖలో విస్తృతస్థాయి భేటీ నిర్వహించనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జనసేన ఎమ్మెల్యేలతో కలిసి విశాఖలో ఆయన 'సేనతో సేనాని' కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని చెప్పారు. ఈ నెల 28న జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. " ఈ నెల 29న పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా చర్చిస్తాం. పర్యావరణం, రక్షిత మంచినీటి పథకం, ఉపాధి కల్పన, ఏడాది నుంచి అందించిన సుపరిపాలనపై చర్చిస్తాం. ఈ నెల 30న జనసేన మహాసభలో పవన్ కల్యాణ్ పాల్గొంటారు" అని నాదెండ్ల తెలిపారు.

# శ్రీశైలానికి స్థిరంగా కొనసాగుతున్న వరద..

## 10 గేట్లు ఎత్తి నీటి విడుదల

శ్రీశైలం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4,71,386 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 5,05,150 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 21,775 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.50 అడుగుల మేర నీరు ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 196.11 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

### సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి
# నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు

హైదరాబాద్ ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచిన సురవరం పార్థివ దేహం వద్ద ఆయన పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. సురవరం చిత్రపటం వద్ద తన సంతాప సందేశాన్ని రాశారు. రాజకీయ సిద్ధాంతాలకు అతీతంగా,



ఒక సీనియర్ నేతకు గౌరవ సూచకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు మగ్దూం భవన్‌కు వెళ్లారు. అక్కడ సురవరం భౌతికకాయానికి అంజలి ఘటించి, ఆయన ప్రజాసేవను స్మరించుకున్నారు. దశాబ్దాల పాటు వామపక్ష ఉద్యమంలోనూ, పార్లమెంటు సభ్యునిగానూ సురవరం సుధాకర్ రెడ్డి దేశానికి, తెలుగు ప్రజలకు అందించిన సేవలు గుర్తు చేసుకున్నారు. సురవరం సుధాకర్ రెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో

- తరువాయి 2లో..

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## ఉపరాష్ట్రపతి తెరపై సైద్ధాంతిక యుద్ధం

%జగదీప్ ధన్‌ఖడ్ అకస్మాత్తుగా 2025 జులై 21న ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తరువాత ఆ పదవికి బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. ఈ మేరకు ఫలితాలు ముందుగానే ఊహించడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. అయినప్పటికీ ఇది చెప్పుకోదగిన సైద్ధాంతిక యుద్ధం. రెండు వైపులా ఆ విధంగా అభ్యర్థుల ఎంపిక జరిగింది. ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన ప్రఖ్యాత ఆర్‌ఎస్‌ఎస్ ఉద్యమనేత. 1998 నుంచి 2004 వరకు రెండుసార్లు కోయంబత్తూరు నియోజక పార్లమెంట్ అభ్యర్థిగా పదవులు సాధించారు. మహారాష్ట్ర గవర్నర్‌గా ఉంటున్నారు. మరోవైపు 'ఇండియా' కూటమి పార్టీలు జస్టిస్ బి. సుదర్శన రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీలో ఉంచాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జన్మించి, న్యాయవాద వృత్తిలో రాణించిన సుదర్శన రెడ్డి సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి. ఎన్‌డిఎ కూటమికి మెజారిటీ (%ఖ్రీశ్రీఖుఅఎవ ఖుఠశీతీఊఎ%) ఉంది. అదనంగా ఎలాంటి సంబంధం లేని ఓటర్లను బిజెడి, బిఆర్‌ఎస్ వంటి పార్టీలను ఆకట్టుకోడానికి ప్రచారం ముమ్మరంగా చేపట్టింది. ఆంధ్రలో ఎన్‌డిఎ భాగస్వామ్యం అయిన తెలుగుదేశం పార్టీని తీవ్రంగా వ్యతిరేకించే వైఎస్‌ఆర్‌సిపి రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది. జస్టిస్ రెడ్డి అభ్యర్థిత్వం రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ రాజకీయానికి ప్రతీకగా నిలిచింది. తమిళనాడులో రాధాకృష్ణన్ అభ్యర్థిత్వం కూడా ఇదే విధంగా ఉంటోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్టా డిఎంకెను ఆత్మరక్షణలో పడేయడానికి ఎన్‌డిఎ రూపొందిస్తున్న పన్నాగాలను సాగనీయకుండా 'ఇండియా' కూటమి గట్టిగా పనిచేస్తోంది.

ముఖ్యమంత్రి స్టాలిన్ తాను 2021 లో అధికారం చేపట్టిన దగ్గర నుంచి కాషాయ వర్గాలతో పోరాటం సాగిస్తూనే ఉన్నారు. మొదటి నుంచి ఆర్‌ఎస్‌ఎస్ హిందుత్వ భావజాలాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉన్నారు. తన తక్షణ రాజకీయ ప్రత్యర్థి ఎఐఎడిఎంకె అయినప్పటికీ ద్రవిడ ఛాంపియన్‌గా తనకు తాను స్థానం సంపాదించుకున్నారు. రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వ్యక్తి అయినందున స్టాలిన్ మద్దతు ఇస్తారన్న ఊహాగానాలను స్టాలిన్ కొట్టిపారేశారు. 'ఇండియా' కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికే తన మద్దతు అని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రభావం ఎలా ఉంటుందో చెప్పలేం.ఈ పరిస్థితుల్లో రాధాకృష్ణన్‌ను రంగంలోకి దించడం వల్ల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కొంతవరకు తమకు ప్రయోజనం కలుగుతుందని బిజెపి ఆశిస్తోంది. అయితే ఈ రాజకీయ సందేశం స్పష్టంగా లేదు.

జీవితాంతం హిందుత్వకు అంకితమైన రాధాకృష్ణన్‌ను దేశంలోనే రెండో అత్యున్నత పీఠంపై కూర్చోబెట్టడానికి మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్‌తో బిజెపి సంబంధాలను విస్తృతం చేసుకుంటోంది. ధన్‌ఖడ్ జీవిత విశేషాలకు, రాధాకృష్ణన్ నేపథ్యానికి చాలా భేదం ఉంది. సంఘ్ పరివార్‌లో ధన్‌ఖడ్ ప్రవేశం చాలా ఆలస్యంగా జరిగింది. దానికి అనుగుణంగా ఉండడంలో విఫలమయ్యారు. ప్రస్తుత భాగస్వాములను రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి మద్దతు ఇచ్చేలా బిజెపి పట్టుసాధించడమే కాకుండా వైఎస్‌ఆర్‌సిపిని కూడా తన చెప్పుచేతల్లో ఉంచుకుంది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వం పరివార్‌ను ఎదిరించడం, సామాజిక న్యాయాన్ని విస్తరణకు ప్రయత్నించడం. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల 2024 సర్వేకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వం వహించారు.

ఈ పోటీని బిజెపికి వ్యతిరేకంగా విపక్షాలను కూడదీయడానికి ఒక అవకాశంగా 'ఇండియా' కూటమి భావిస్తోంది. ద్రవిడ భూమిలో బిజెపి చెప్పుకోదగిన రాజకీయ ప్రభావాన్ని చూపించలేకపోయినప్పటికీ సమర్థవంతమైన నాయకునిగా రాధాకృష్ణన్‌ను బిజెపి ఏరికోరి ఎంచుకుంది. మాజీ ముఖ్యమంత్రి, ఎఐఎడిఎంకె నేత ఎడప్పాడి పళని విధంగానే రాధాకృష్ణన్ గౌండర్ సామాజిక వర్గానికి చెందిన ఒబిసి నాయకుడు. ఈ సామాజికవర్గానికి తమిళనాడులో చెప్పుకోదగిన బలం ఉంది. అంతేకాకుండా రాధాకృష్ణన్‌కు అన్ని వర్గాల నాయకులతో సత్సంబంధాలు ఉన్నాయి. డిఎంకె దివంగత ప్రముఖ నేత కరుణానిధి నుంచి ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ వరకు అందరికీ ఆయన మిత్రుడే. చాపకింద నీరులా నిశ్శబ్ద ప్రభావవంతమైన నెట్‌వర్క్ ఉంది. తమ నాయకుడే ఢిల్లీ పీఠంపై ముఖ్య అధినేతగా, అత్యంత ప్రతిష్ఠాత్మక పదవిని పొందుతున్నాడన్న ఆనందం తమిళనాడు యువ ఓటర్లలో ఉందని బిజెపి అంచనా వేస్తోంది.

గత కొన్నేళ్లుగా తమిళనాడులో నిలదొక్కుకోడానికి బిజెపి అనేక ఎత్తుగడలు వేస్తోంది. కొత్తవారు, పార్టీ ఫిరాయింపుదార్లు, రాష్ట్ర బిజెపి విభాగంలోకి వచ్చే అవకాశం ఉందని ఊహిస్తోంది. ఉపరాష్ట్రపతి పదవి రాజ్యాంగపరమైనది, రాజకీయ పక్షపాతాలతో సంబంధం లేనిదన్న వాదన ఉన్నా ఈ సంభావ్య నియామకం ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారన్న తీవ్రవిమర్శలు ఇప్పటికే ఉంటున్నాయి. ఇప్పటివరకు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్ కేంద్రానికి కళ్లు, చెవులుగా పనిచేస్తారో లేదా అలాంటి విమర్శలకు తావు లేకుండా రాజ్యాంగ ప్రతిష్ఠకు ప్రతిబింబంగా ఉంటారో తరువాత తెలుస్తుంది. ఈసారి ఉపరాష్ట్ర పదవికి పోటీపడుతున్న ఇద్దరు అభ్యర్థులు దక్షిణ రాష్ట్రాల వారు కావడం విశేషం. ఇప్పటివరకు జరిగిన 16 ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్ దయాళ్ శర్మ మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి.

## ఆకాశంలో భారత్‌కు అభేద్య కవచం..

వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) తొలి ప్రయోగ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు. ఈ చారిత్రాత్మక విజయంపై డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, భారత సాయుధ దళాలను, పారిశ్రామిక వర్గాలను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. "ఐఏడీడబ్ల్యూఎస్ విజయవంతమైన అభివృద్ధికి కృషి చేసిన డీఆర్‌డీవో, సాయుధ దళాలు, పరిశ్రమలకు నా అభినందనలు. ఈ ప్రత్యేకమైన ప్రయోగ పరీక్ష మన దేశ బహుళస్థాయి గగనతల రక్షణ సామర్థ్యాన్ని రుజువు చేసింది. శత్రువుల వైమానిక దాడుల నుంచి దేశంలోని కీలక ప్రాంతాలకు, ముఖ్యమైన సంస్థలకు ఇది మరింత పటిష్ఠమైన రక్షణ కల్పిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) అనేది ఒకే వ్యవస్థ కాదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బహుళస్థాయి రక్షణ వ్యవస్థ. ఇందులో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (క్యూఆర్‌శామ్), అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (వీషోరాడ్స్) క్షిపణులతో పాటు అధిక శక్తివంతమైన లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ (డీఈడబ్ల్యూ) కూడా ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నీ కలిసి భారత గగనతలానికి ఒక అభేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి భారత్ సిద్ధం

### త్వరలోనే 6జీ : ప్రధాని మోదీ

చివరి నాటికి మొదటి మేడ్ ఇన్ ఇండియా చిప్ మార్కెట్లోకి వస్తుంది. అలాగే భారత్? ఇప్పుడు మెట్రో కోచ్‌లు, రైలు కోచ్‌లు, రైలు లోకోమోటివ్‌లు ఎగుమతి చేయడం ప్రారంభించింది. అలాగే భారత్ త్వరలో 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎగుమతి చేయడం అనే మరో మైలురాయిని చేరుకోనుంది. దీనికి సంబంధించిన ప్రధాన కార్యక్రమం ఆగస్టు 26న జరుగుతుంది' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'ఓటు బ్యాంకు రాజకీయాల్లోనే గత ప్రభుత్వాలు'**

ప్రతిపక్ష పార్టీల అంతరాయలు ఉన్నప్పటికీ ఇటీవల ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లోనూ ప్రభుత్వం సంస్కరణలను కొనసాగించిందిని ప్రధాని మోదీ అన్నారు. గత ప్రభుత్వాలు దేశాన్ని ఓటు బ్యాంకు రాజకీయాల్లో చిక్కుకుపోయాని విమర్శించారు. ఎన్నికలకు మించి ఆలోచించే దృక్పథం వారికి లేదని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, బాగా అభివృద్ధి చెందిన దేశాలకే సాధ్యమవుతుందని ఆ ప్రభుత్వాలు నమ్ముతున్నాయని పేర్కొన్నారు. అవసరమైనప్పుడు భారత్? ఆ దేశాల నుంచి దిగుమతి చేసుకోగలదని వ్యాఖ్యనించారు. ఆ ఆలోచన వల్లే భారత్? అనేక దేశాల కంటే చాలా సంవత్సరాలు వెనకబడిపోయిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ యుగం ప్రారంభమైనప్పుడు, ఆ సమయంలో ప్రభుత్వం అనిశ్చితంగా ఉందని ఆయన అన్నారు. 2G యుగంలో, జరిగిన సంఘటనలు అందరికీ తెలిసినవేనని చెప్పారు. 2G, 3G,4G టెక్నాలజీల కోసం భారత్?, విదేశీ దేశాలపై ఆధారపడి ఉందని అని అన్నారు.

## యూరియా, ఎరువుల ధరలు పెంచితే.. కఠిన చర్యలే!

డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలు, సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన పునరుద్ఘాటించారు.ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపులను తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. దీనివల్ల మధ్య దళారుల జోక్యాన్ని తగ్గించి, ధరలను నియంత్రించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. విజిలెన్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేసి, ఎరువుల అక్రమ నిల్వలను, అక్రమ అమ్మకాలను అరికట్టాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువులు పక్కదారి పట్టకుండా స్టాక్ చెకింగ్ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పంటల సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని చెప్పారు. ఈ చర్యల ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు అందించి, వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.

## ముగిసిన సురవరం అంతిమయాత్ర..

సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సురవరం సుధాకర్‌రెడ్డి.. శుక్రవారం రాత్రి హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే.

## సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు

చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూశారు. ఇవాళ ఆయన అంతిమయాత్ర జరగనుంది. అనంతరం ఆయన భౌతికకాయాన్ని గాంధీ ఆసుపత్రి మెడికల్ కాలేజీకి దానం చేయనున్నారు.

## భార్యతో గొడవ

## పసికందుని బుడమేరులో విసిరేసిన తండ్రి

ప్రస్తుతం రోజురోజుకు దారుణాలు ఎన్నో వెలుగు చూస్తున్నాయి. కొన్ని ఘటనలు అయితే మనస్సు తరుక్కుపోతున్నాయి. భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ. అది కాస్త చినుకు చినుకు గాలి వాన అయ్యింది. అభం శుభం తెలియని ఆ పసికందు పాలిట శాపమైంది. అమ్మ ఒడిలో సేదతీరాల్సిన చిట్టితల్లి ముళ్ల పొదల పాలైంది. భార్యపై కోపంతో ఆగ్రహించిన భర్త కన్న కూతురును బుడమేరులోకి విసిరేసి వెంటనే అక్కడ నుంచి పారిపోయాడు. కన్న తండ్రే కర్కశంగా ప్రవర్తించాడు. నాన్న వెంట వెళ్లిన ఆ చిన్నారికి ఏం తెలుసు ఇలా జరుగుతుందని. స్థానికులకు ఆ చిన్నారి ఏడుపులు వినిపించాయి. అందరి మనసులను కలచివేస్తోంది. ఈ ఘటన విజయవాడలో చోటు చేసుకుంది. అసలు ఏం జరిగిందంటే?



**వివరాలు ఇలా:** చిట్టినగర్‌కు చెందిన కానూరు వెంకటస్వామి, పోలమ్మలు భార్యాభర్తలు. వీరిద్దరూ చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ సీసాలు సేకరిస్తారు. వాటిని అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉంటారు. వీరికి ఆరుగురు పిల్లలు. చివరి పాప అంజమ్మకు 3 నెలలు. పోలమ్మ న్యూ రాజరాజేశ్వరీపేటలోని పుట్టింటికి కాన్పు నిమిత్తం వచ్చింది. ప్రస్తుతం ఆమె అక్కడే ఉంటోంది. శుక్రవారం రాత్రి అక్కడికి భర్త వచ్చాడు. భార్యతో చిన్న విషయమై గొడవపడ్డాడు. అది కాస్త పెద్దదిగా మారింది.

దాంతో ఆ రాత్రి 8 గంటల సమయంలో చివరి కుమార్తె అయిన అంజమ్మను తన వెంట తీసుకుని కోపంతో వెళ్లిపోయాడు. న్యూ రాజరాజేశ్వరీపేట బుడమేరు వంతెన పైనుంచి శిశువును బుడమేరులోకి విసిరేసి, పారిపోయాడు. రాత్రి 9.30 గంటల సమయంలో స్థానికుడు బేతాళం నాగరాజుకు చిన్నారి ఏడుపులు వినిపించాయి. ఆ పాపను చేరదీశాడు. స్థానికుల సాయంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు అప్పగించగా ఆసుపత్రికి తరలించారు.

**రాత్రంతా విచారణ:** ఈ ఘటనపై అజిత్‌సింగ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆధారాల కోసం సీసీ కెమెరాలను పరిశీలించడం ప్రారంభించారు. చుట్టుపక్కల ప్రాంతాల వారిని విచారించారు. శనివారం ఉదయం చిన్నారి తల్లి పోలమ్మ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. భర్త తనతో గొడవ పడి పాపను తీసుకుపోయాడని కన్నీటిపర్యంతమయ్యారు.

చిట్టినగర్ కొండపై ఉన్న తన ఇంటికి వెళ్లి భర్త, బిడ్డ కోసం వెతికానని వారి ఆచూకీ ఎక్కడా కనిపించకపోవడంతో రాత్రంతా వెతుకుతూనే ఉన్నానని పోలీసులకు తెలిపారు. బుడమేరులో ఓ పాపను పడేసారని తెలిసి వచ్చానని వివరించారు. శిశువు తల్లితండ్రుల వివరాలు తెలియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. కర్కశ తండ్రి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్‌ఎస్ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) ను ఈ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు లినమోదు చేసుకోవడానికి Meekosam. ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## ఎస్సీ యువతకు బంపరాఫర్!

### ఏపీ ప్రభుత్వ ఉచిత డ్రైవింగ్ శిక్షణ... దరఖాస్తు వివరాలు!

అమరావతి, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) యువతకు ఉచిత హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణను అందించబోతోంది. ఈ శిక్షణను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్‌లలో నిర్వహించనున్నారు. శిక్షణకు అయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. దీంతో ఆర్థిక సమస్యల కారణంగా అవకాశాలు కోల్పోయిన యువతకు ఇది ఒక మంచి అవకాశం కానుంది. ప్రతి జిల్లాలో పది మందిని ఈ శిక్షణకు ఎంపిక చేస్తారు. వారిలో ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు ఉంటారు. ఎంపికైన వారికి పూర్తి స్థాయి శిక్షణను ఉచితంగా ఇస్తారు. శిక్షణ అనంతరం డ్రైవింగ్ రంగంలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా రవాణా రంగంలో భారీ వాహన డ్రైవర్లకు డిమాండ్ ఎక్కువగా ఉన్నందున యువతకు మంచి భవిష్యత్తు ఉండే అవకాశం ఉంది. అభ్యర్థులు కొన్ని అర్హతలు కలిగి ఉండాలి. 20 ఏళ్లు పైబడిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే లైట్ మోటార్ వెహికల్ (LMV) లైసెన్స్ ఉండాలి. దరఖాస్తుతో పాటు ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హతలు, LMV లైసెన్స్ కాపీ, స్వీయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలి. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన వారిని ఎంపిక చేస్తారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కాకినాడలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలి. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను పూర్తి స్థాయిలో అందించి దరఖాస్తు చేసుకోవాలి. వివరాల్లో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు. ఎంపిక ప్రక్రియపై సందేహాలు ఉన్నవారు ఎస్సీ కార్పొరేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి కె. సందేశ్‌ను సంప్రదించవచ్చు. ఆయన మొబైల్ నంబర్ 76719 49476. మొత్తానికి ఎస్సీ కార్పొరేషన్, ఆర్టీసీలు కలిసి యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ అందించేందుకు ముందుకు రావడం నిరుద్యోగ ఎస్సీ యువతకు పెద్ద ఆశీర్వాదంగా నిలవనుంది.

తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
ఆగస్టు 25,
సోమవారం 2025



# పారిపోయేందుకు నొయిడా నిందితుడి యత్నం..

## కాళ్లపై కాల్పులు జరిపిన పోలీసులు





**అదనపు కట్నం కోసం తల్లిదండ్రులతో కలిసి..భార్యను తీవ్రంగా కొట్టి నిప్పంటించి కేసులో నొయిడాకు చెందిన విపిన్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సీన్ రీకన్‌స్ట్రక్షన్‌కు తీసుకువెళ్తుండగా సిర్సా చౌరాహా సమీపంలో పోలీసుల నుంచి గన్ లాక్కొని, పారిపోవడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. వెంటనే అతడి కాలిపై కాల్చి..అదుపులోకి తీసుకున్నామన్నారు.**

భార్యను చంపాననే పశ్చాత్తాపం విపిన్‌లో ఏమాత్రం కనిపించట్లేదని పోలీసులు పేర్కొన్నారు. తన భార్యను తాను హత్య చేయలేదని..ఆమే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుందని నిందితుడు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. భార్యాభర్తల గొడవలు సాధారణ విషయాలని..ఈ మాత్రం దానికే నిక్కీ ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏముందంటూ తిరిగి తమనే ప్రశ్నిస్తున్నాడన్నారు. హత్య అనంతరం బంధువులను, పోలీసులను తప్పుదారి పట్టించేందుకు విపిన్ ప్రయత్నించినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఆమెతో ఉన్న ఫొటోలు షేర్‌చేసి..'ఆత్మహత్య చేసుకొని..నన్నెందుకు ఒంటరిగా వదిలి వెళ్లిపోయావ్' అంటూ పోస్టులు పెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన వీడియో ఆధారంగా అతడిని అరెస్టు చేశామన్నారు.

### మెర్సిడెస్ కారు ఇవ్వలేదనే..

వివాహ సమయంలో కట్నంగా కారు, నగదు, విలువైన వస్తువులు ఇచ్చినప్పటికీ నిక్కీ భర్త విపిన్, అతడి తల్లిదండ్రులు అదనపు కట్నం కోసం హింసించేవారని మృతురాలి తండ్రి పేర్కొన్నాడు. ఇటీవల తాను మెర్సిడెస్ కారు కొనుగోలు చేశానని..నాటి నుంచి తమకు కూడా అదే కారు ఇప్పించాలని విపిన్ పలుమార్లు ఒత్తిడి తీసుకువచ్చాడన్నారు. ఈ నేపథ్యంలోనే అదనపు కట్నం కోసం ఈ దారుణానికి పాల్పడ్డాడని వాపోయారు. నిందితులకు కఠిన శిక్ష విధించేలా అధికారులను ఆదేశించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను కోరారు.

నొయిడాకు చెందిన నిక్కీ అనే మహిళను గురువారం అదనపు కట్నం కోసం ఆమె భర్త, అత్త తీవ్రంగా కొట్టి..పెట్రోల్ పోసి నిప్పంటించారు. తీవ్రంగా కాలిన గాయాలతో ఉన్న బాధితురాలిని స్థానికుల సహాయంతో ఆమె సోదరి ఆస్పత్రికి తరలించగా అప్పటికే నిక్కీ ప్రాణాలు కోల్పోయింది. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్.. ట్రంప్‌ను సీరియస్‌గా తీసుకో..: నిక్కీహేలీ సూచన

**రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాన్ని భారత్ సీరియస్‌గా తీసుకోవాలని అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ సూచించారు. భారత్‌కు మంచి మిత్రురాలిగా ఆమెకు పేరున్న విషయం తెలిసిందే. న్యూఢిల్లీ-వాషింగ్టన్ మధ్య తాజా విభేదాలను ఉద్దేశించి ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు.**

"రష్యా నుంచి చమురు విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాలను భారత్ సీరియస్‌గా తీసుకోవాలి. దాని పరిష్కారం కోసం వీలైనంత త్వరగా శ్వేతసౌధంతో కలిసి పనిచేయాలి. దశాబ్దాలుగా రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న స్నేహం, విశ్వాసమే.. ప్రస్తుత ఒడుదొడుకులను దాటేందుకు బలమైన పునాదిగా ఉపయోగపడుతుంది.

వాణిజ్యంలో, రష్యా చమురుపై అభిప్రాయభేదాలు వంటివి పరిష్కరించుకోవడానికి బలమైన చర్చలు, సంప్రదింపులు అవసరం. చైనా(%జప్త్రఖుఅ%)ను ఎదుర్కోవడానికి అమెరికాకు న్యూఢిల్లీలో మిత్రులు ఉండాలి అన్న అంశం చాలా ముఖ్యమైంది. దానిని ఏమాత్రం విస్మరించడకూడదు" అని ఆమె పోస్టు చేశారు.

ఆంక్షలు విధించి భారత్ ను అమెరికా దూరం



చేసుకోవడంపై నిక్కీ హేలీ గతంలో కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనాను ఎదుర్కోవాలన్న వ్యూహాత్మక లక్ష్యాల సాధనకు ట్రంప్ నిర్ణయాలు విపత్కరంగా మారాయని ఇటీవల ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ పత్రికకు రాసిన కాలమ్‌లో ఆమె స్పందిస్తూ "ప్రపంచంలో ఆరోవంతు జనాభాకు కేంద్రం భారత్. అత్యంత యువ జనాభాతో చైనాను దాటేసింది. మరోవైపు డ్రాగన్ జనాభాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ " అని పేర్కొన్నారు.

మరో వైపు భారత్ లాంటి మిత్రదేశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూరం చేసుకోవడంపై మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన దౌత్య ప్రయత్నాలు జరగకుండా, అల్టిమేటంలు జారీ చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. భారత్, అమెరికా మధ్య పోరు దురదృష్టకరమని అభివర్ణించారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీ మధ్య ఈ పోరాటం దురదృష్టకరం. సాధారణ వ్యాపార విధానంలో నిజమైన దౌత్య ప్రయత్నం లేకుండా గొప్ప దేశాలు ఎల్లప్పుడూ ప్రజలకు అల్టిమేటంలు ఇవ్వడం ద్వారా గొప్పతనాన్ని ప్రదర్శించవు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పాలనలో చర్చలు పరస్పర సహకారం, గౌరవం ద్వారా జరిగాయి. కానీ ఇప్పుడు కొంచెం ఎక్కువ ఆదేశాలు, ఒత్తిడితో జరుగుతున్నాయి" అని జాన్ కెర్రీ తెలిపారు.

### పుతిన్ చర్యలతో సంతోషంగా లేను

రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి చేయడంపై అమెరికా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధానికి ఈ చమురు సొమ్ము ఉపయోగపడుతోందని.. భారత్ అవసరం వెతుక్కొని వ్యాపారం చేస్తోందని ట్రంప్ సలహాదారుడు పీటర్ నవారో తీవ్ర ఆరోపణలు చేశారు. ట్రంప్ 25శాతం పెనాల్టీలను భారత్ దిగుమతులపై విధించారు. ట్రంప్ కార్యవర్గం కీలక నాయకులు న్యూఢిల్లీపై తరుచు నోటికొచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారు. మరోవైపు చమురు ధరలు పెరిగితే 150 కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడతారని భారత్ వాదిస్తోంది.

# దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.6వేలు

**అమరావతి, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి**

దివ్యాంగుల పింఛన్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్కొక్కరికి రూ.5 వేలు పింఛను ఇస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 18 ఏళ్లలోపు మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు పింఛన్లు కొనసాగుతాయని, నోటీసులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒక్కొక్కరికి రూ.6వేల చొప్పున పింఛన్లు కొనసాగుతాయని పేర్కొంది. 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్న 60 ఏళ్లు పైబడిన వారిని వృద్ధుల జాబితాలోకి మార్చి రూ.4 వేల పింఛన్ ఇవ్వనున్నారు. అర్హత ఉండి పింఛను రద్దయితే అప్పీలు చేసుకోవచ్చని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.



# ఆ ఓటర్లలో 98శాతం మంది పత్రాలు అందాయి: ఎన్నికల కమిషన్




బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) సందర్భంగా కొత్తగా నమోదు చేసుకున్నవారిలో 98.2 శాతం మంది నుంచి ధ్రువీకరణ పత్రాలు ఇప్పటికే అందాయని ఎన్నికల కమిషన్ ఆదివారం వెల్లడించింది. తాజాగా పబ్లిష్ చేసిన ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు, క్లెయిమ్‌లు తెలియజేసేందుకు మరో ఎనిమిది రోజుల గడువు ఉంది.

### ఓట్లచోరీకి ఇక.. బిహార్ వంతు: రాహుల్

ముసాయిదా జాబితాలో తప్పుగా నమోదైన వివరాలను సరిచేయించుకోవడానికి ఓటర్లకు ఇదే చివరి అవకాశమని ఈసీ వెల్లడించింది. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫామ్స్ ఇచ్చిన సమయంలో సమర్పించని పత్రాలను ఇప్పుడు సబ్మిట్ చేయవచ్చని వెల్లడించింది. "బిహార్ సీఈవో ఇచ్చిన సమాచారం ప్రకారం ఇప్పటి వరకు 98.2 మంది పత్రాలు అందాయి" అని ఈసీ పేర్కొంది. జూన్ 24 నుంచి ఆగస్టు 24లోపు ఇవి ఈసీకి చేరాయి. సగటున రోజుకు 1.64శాతం మంది సమర్పించినట్లైంది. సెప్టెంబర్ 1వ తేదీ వరకు సమయం ఉందని వెల్లడించింది.

### ఎన్‌డీఏ ఓట్ల దోపిడీ జరగనీయం..

మరోవైపు బిహార్‌లో ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అరారియా ప్రాంతంలో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ.. ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) పేరిట ఎన్‌డీఏ ప్రభుత్వం ఓట్లను తస్కరించదాన్ని తాము చూస్తూ ఊరుకోబోమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని పేర్కొన్నారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌తో కలిసి రాహుల్ గాంధీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.



# గగన్ యాన్ మిషన్ లో కీలక ముందడుగు... ఇస్రో ఎయిర్ డ్రాప్ టెస్టు విజయవంతం

**గగన్‌యాన్ మిషన్ కోసం ఇస్రో కీలక పరీక్ష విజయవంతం**


**పారాచూట్ ఆధారిత వేగాన్ని తగ్గించే వ్యవస్థపై ప్రయోగం**

**ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ (ఐఏడీటీ-01) సక్సెస్**


**వ్యోమగాముల సురక్షిత ల్యాండింగ్‌కు ఈ పరీక్ష కీలకం**

**ఇస్రో, డీఆర్‌డీఓ, వైమానిక, నౌకాదళాల సమన్వయంతో పరీక్ష**





భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ దిశగా మరో కీలక మైలురాయిని అధిగమించింది. మానవసహిత అంతరిక్ష యాత్రలో వ్యోమగాముల భద్రతకు అత్యంత ముఖ్యమైన పారాచూట్ వ్యవస్థ పనితీరును పరీక్షించేందుకు చేపట్టిన "ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ (ఐఏడీటీ-01)"ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం గగన్‌యాన్ మిషన్ విజయానికి చాలా కీలకమైనదిగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చే క్రమంలో వ్యోమగాములు ఉండే మాడ్యూల్ వేగాన్ని నియంత్రించి, దానిని సురక్షితంగా దించడం కోసం ఈ పారాచూట్ వ్యవస్థను ఉపయోగిస్తారు. ఈ వ్యవస్థ మొదటి నుంచి చివరి వరకు ఎలా పనిచేస్తుందో సమగ్రంగా నిరూపించేందుకే ఈ తాజా పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా పారాచూట్ వ్యవస్థ పనితీరును విజయవంతంగా ప్రదర్శించినట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి. ఈ కీలక ప్రయోగం కేవలం ఇస్రో ఒక్కటే కాకుండా, దేశంలోని పలు ప్రముఖ రక్షణ, పరిశోధనా సంస్థల సమష్టి కృషితో సాధ్యమైంది. భారత వైమానిక దళం (%ఞూఖీ%), డీఆర్‌డీఓ, భారత నౌకాదళం, ఇండియన్ కోస్ట్ గార్డ్ ఈ పరీక్షలో ఇస్రోతో కలిసి పాలుపంచుకున్నాయి. ఈ సంస్థలన్నీ సమన్వయంతో పనిచేసి ఈ క్లిష్టమైన ప్రయోగాన్ని విజయవంతం చేశాయి. గగన్‌యాన్ మిషన్ ద్వారా వ్యోమగాములను సురక్షితంగా అంతరిక్షంలోకి పంపి, తిరిగి భూమికి తీసుకురావడమే లక్ష్యంగా ఇస్రో ముందుకు సాగుతోంది. ఈ ప్రయోగ విజయం ఆ లక్ష్య సాధనలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది.



# సిఎం రిలీఫ్ ఫండ్‌కు మెగాస్టార్ చిరంజీవి రూ.కోటి విరాళం

సిఎం రిలీఫ్ ఫండ్‌కు మెగాస్టార్ చిరంజీవి రూ.కోటి విరాళం అందజేశారు. ఈ చెక్‌ను సిఎం చంద్రబాబుకు అందజేశారు.

# వాహన శోధకుల భద్రతకై ప్రత్యేక చర్యలు.

## ఆలమూరు ఎస్సై జి నరేష్.

**ఆలమూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



రోడ్లపై ప్రయాణించే వాహన శోధకుల భద్రతకై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆలమూరు ఎస్సై జి నరేష్ తెలిపారు. జొన్నాడ - ఆలమూరు ఆర్ అండ్ బి రోడ్ లో "ఎస్" టర్నింగ్ వద్ద ఇరువైపులా దట్టమైన పొదలు అల్లుకోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనబడక అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహన దారుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఎస్ టర్నింగ్ వద్ద ఇరువైపులా ఉన్న తుప్పలను యుద్ధ ప్రాతిపదికపై తొలగించారు. దీంతో వాహనదారులకు ఎదురెదురుగా వచ్చే ప్రతి వాహనం కనబడటంతో ప్రమాదాలు జరగకుండా నిరోధించారు. అలాగే ఈ రోడ్డుపై నిర్నితమైన వేగంతోనే వెళ్లాలని వాహనదారులకు సూచించారు. అలాగే అదే ప్రాంతంలో రోడ్డు మార్జిన్లో పెద్దపెద్ద గోతులు పడడంతో దానిని గుర్తించిన ఎస్సై తన సిబ్బంది సహాయంతో తాత్కాలికంగా పూడ్చారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

సోమవారం 25 ఆగస్టు 2025

## కోనసీమ కాపు ఉద్యోగ సేవా సమితి సేవలు ప్రశంసనీయం....

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.....



**కొత్తపేట, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రతిభ గల విద్యార్థుల అభివృద్ధికి కుల సంఘాలు, సేవా సంఘాలు ఇతోధికంగా కృషిచేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సంఘం ఏదైనా వెనుకబడిన వారి అభివృద్ధికి పాటుపడినప్పుడు సంఘం యొక్క ప్రయోజనం నెరవేరుతుందన్నారు. ఆదివారం అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో కోనసీమ కాపు ఉద్యోగ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిభగల నిరుపేద కాపు విద్యార్థినులకు నగదు పురస్కారాలు అందించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా పలువురి విద్యార్థినీ, విద్యార్థులకు నగదు పురస్కారాలను కోనసీమ కాపు ఉద్యోగ సేవా సమితి వారు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 78 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ.5 వేల ప్రోత్సాహకాన్ని సమితి వారు అందించారు. ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థినీ, విద్యార్థులను ఎమ్మెల్యే బండారు అభినందించారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా నడిపించిన కోనసీమ కాపు ఉద్యోగ సేవాసమితి అధ్యక్షుడు నల్లా రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి పిండి శివ మారుతీ వరప్రసాద్ మరియు సేవ సమితి సభ్యులను ఎమ్మెల్యే బండారు అభినందించారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,ఆకుల రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.




## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల

**అమలాపురం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు. బ్రహ్మకుమారిస్ చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, నల్లా చిట్టి తదితరులు పాల్గొన్నారు

## వంద పడకల ఆసుపత్రి మంజూరు పట్ల బిజెపి హర్షం



**కూనవరం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం విలేకరి):**

విఆర్ పురం,ఎటపాక చింతూరు, కూనవరం మండలాల ప్రజలకు ఎప్పటినుండో ఎదురుచూస్తున్న 100 పడకల ఆసుపత్రి చింతూరికి మంజూరు అవటం హర్షనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవిలకు బిజెపి రాష్ట్ర నాయకులు నోముల రామారావు, జిల్లా మాజీ కార్యదర్శి పాయం వెంకయ్య, జిల్లా కార్యదర్శి మోదుగ పెరమయ్య, బోర్ర కామేశ్వరి కారం ధారయ్య, అసెంబ్లీ కన్వీర్ కరక పవన్ కుమార్, మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, వి ఆర్ పురం మండల అధ్యక్షులు ఉయిక రత్తయ్య, మండల సెక్రెటరీ నోముల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ తుర్లపాటి కృష్ణార్జునరావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు బిజెపి ప్రతినిధులు వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ ద్రుష్టి కి తీసుకోని వెళ్ళమని నాలుగు మండలాల్లో ఆసుపత్రుల అభివృద్ధికి కూడా గతంలో వైద్య మంత్రి కామినేని శ్రీనివాస్ మంజూరు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు సూపర్ సిక్స్ (6).ని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ ప్రాంతంలో వైద్య అధికారులు పూర్తి సహకారం ఉంటుందని భవిష్యత్తులో ఇదే ఆసుపత్రి అన్ని రోగాలకు అందుబాటులో వైద్యం ఉంటుందని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి న్యాయం చేస్తామని బీజేపీ.నాయకులు తెలిపారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### -వైసీపీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి




**వి ఆర్ పురం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

వి ఆర్ పురం మండలంలోని శబరి గోదావరి వరద బాధితులను పరామర్శించిన రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వరద బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మండలంలోని వార్డు మెంబెర్ సభ్యులు పరంకుశం శ్రీను, దేవి దంపతుల కుమారుడు వంశీకృష్ణ ఇటీవల అకాల మరణం చెందడం జరిగిందని తెలుసుకొని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చడంతో పాటు, వీడియో కాలనీలోని వైసిపి కార్యకర్త ముత్యాల యశ్వంత్ బైక్ యాక్సిడెంట్ లో రెండు చేతులు విరిగినవి వారిని పరామర్శించి, వివిధ కారణాల చేత ఇబ్బంది పడ్డ కార్యకర్త కుటుంబాలకు వారికి మనోధైర్యాన్ని ఇచ్చి నేనున్నాను మీ వెనక వైస్సార్సీపీ పార్టీ ఉందని మనో ధైర్యాన్ని నింపారు. అనంతరం వడ్డేగూడెం, వడ్డే గూడెంకాలనీ, శ్రీ రామగిరి రాజుపేట,చింతరేవుపల్లి గ్రామాలలో పర్యటించి వరద బాధితుల నుంచి వినతుల స్వీకరించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి వరదలలో నిర్వాసిత ప్రజలను ఆదుకునే విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, నిర్వాసితులంటే ఈ కూటమి ప్రభుత్వానికి ఎందుకంత చిన్న చూపు అని విమర్శించారు. సుమారు వరదలు వచ్చి ఐదు ఆరు రోజులు అయినా జలదిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాల ప్రజలు బాధలు వర్ణాతిరమని బాధితులను పట్టించుకునే విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు అన్ని విధాల న్యాయం జరిగిందని వారన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి ఏటా వరదలు సంభవిస్తాయని స్థానిక మండల నాయకులకు నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యేకి వారికి తెలియదా... ముందస్తుగా వరద సహాయ చర్యల్లో భాగంగా బఫర్ స్టాక్ ఎందుకు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. మండలంలో వరదలు సంభవించి గ్రామాలన్ని మునుగుతున్న నేటి వరకు స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష వరద బాధితులను పరామర్శించిన సందర్భం లేదు నేటికీ అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో నిత్యవసర సరుకులు అందించలేదు. దీన్ని బట్టి చూస్తా ఉంటే ఈ నాలుగు మండలాల్లో ఉన్నటువంటి ప్రజల మీద వరద బాధితుల మీద స్థానిక ఎమ్మెల్యే కు ఏమాత్రం బాధ్యత ఉన్నదో అర్థమవుతోంది. గత ప్రభుత్వ హయాంలో వరద బాధితులను ఆదుకునే విషయంలో మండలానికి ఇద్దరు ఐఏఎస్లను నియమించి, బాధితులు అందరికీ న్యాయం చేసిన సందర్భాలు ఉన్నాయి. మేము అధికారంలో ఉన్నప్పుడు నాలుగు మండలాల్లోని సుమారుగా ముప్పై రెండు గ్రామాలను ప్రయారిటీ హాబిడేషన్లోకి తీసుకువచ్చి ఆ రోజుల్లోనే సర్వేలు చేశాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా ఒక సంవత్సరం నరకాలం అవుతున్నప్పటికీ నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా ఎవరికీ కూడా ఇచ్చినటువంటి సందర్భాలు లేవు. ఇవ్వకపోగా సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ నిర్వాసితులను అయోమయంలోకి నేడుతున్నారని వారన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు వరద బాధితులకు పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసే విధంగా ముందుకు వెళ్లాలని హితావు పలికారు. ఈ ప్రాంత పోలవరం నిర్వాసితుల పక్షాన, వరద బాధితుల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని న్యాయం జరిగే వరకూ పోరాడుతమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వరద బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయకపోతే పోరాటం చేస్తాం

### -రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్

**టి.నరసాపురం, ఆగస్టు 24 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**




గ్రీన్ ఫీల్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని పరిహారం పెంచాలని గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు తారు రోడ్లుగా నిర్మాణం చేయాలని భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ హెచ్చరించారు. ఆదివారం టీ నర్సాపురం లోని శివాలయం ప్రాంగణంలోని కాశీ విశ్వేశ్వర కళ్యాణమండపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 2న ఉదయం 10 గంటలకు సర్వీస్ రోడ్లు, పరిహారం పెంపు తదితరు సమస్యలపై జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం వద్ద హైవే దిగ్బంధనం కార్యక్రమం చేపట్టాలని సదస్సు నిర్ణయించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కున్నారని విమర్శించారు. అతి తక్కువ పరిహారం ఇవ్వడం వలన భూసేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా రోడ్డు నిర్మాణం పూర్తి అవుతున్న దశలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు రైతులను మోసగించడం అన్యాయమన్నారు. రైతులకు, ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకుండా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. చింతలపూడి, టీ.నర్సాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం గోపాలపురం, దేవరపల్లి మండలాల్లో రైతులు, ప్రజలు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలకు ఎగ్జిట్స్ నిర్మాణం చేయాలన్నారు. అండర్ పాస్ లు తగినంత వెడల్పు ఎత్తులో నిర్మాణం చేయకపోవడం వలన కూడా పంటలు తెచ్చుకోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలుచేసి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈనెల 4న జరిగిన చలో కలెక్టరేట్ ధర్నా సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు, ప్రజలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ, వామిశెట్టి హరిబాబు, పర్వతనేని మురళి,మాలెం పాటి హరిబాబు, చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన రైతులు అన్ని రకాలుగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రభుత్వాలకు ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్న రైతులు, ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు ఉపయోగం లేని గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం ఎందుకు అని ప్రశ్నించారు. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రామకృష్ణ, దావులూరి రాంబాబు, అద్దంకి జగ్గారావు, బాహుబలి రాజు, దావులూరి వెంకటేశ్వరరావు, బైగాని సత్యనారాయణ, భూ బత్తుల రాంబాబు, మరీదు నాగేశ్వరరావు, చీకటి సర్వేశ్వరరావు, గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ రవణమ్మ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న కోరుకొండ

**అంబాజీపేట, ఆగష్టు24 (తెలుగురాష్ట్రం విలేకరి):**



డాబి ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రావులపాలెం సిఆర్సీ ఫంక్షన్ హాల్లో మదర్ థెరిస్సా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న సేవాపరులకు జాతీయ సేవా ప్రతిభా పురస్కార పురస్కారం గుడివాడ సిఐ రవణమ్మ, ప్రముఖ శిల్పి,రాజ్ కుమార్ వడియార్, అన్నా మినిస్ట్రీస్ ఐఈ కుమార్ పలువురు పెద్దలు చేతులు పేదరికంతో కుటుంబాన్ని పోసించుకుంటు తన కుమార్తె మమత పేరుతో మమత స్వచ్ఛంద సేవా సమితిని స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేయుచు పెద్దలను గౌరవిస్తూ చిన్నవారిని ప్రోత్సహించేందుకు ఎన్నో సంవత్సరాలు తమ వంతు సేవలు సమాజానికి చేయుచున్న మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాక అద్యక్షులు, డా,కోరుకొండ జాన్ కు మదర్ థెరిస్సా జాతీయ సేవా ప్రతిభా పురస్కారం ఇచ్చినట్లు డా దిడ్ల కిషోర్ తెలిపారు. మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో చేవలను సిఐ రవనమ్మ తెలుసుకుని అబినందించారు. ఈ కార్యక్రమంలో డా,గుబ్బల రాంబాబు, సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుందర్, కళాకారులు మంగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలి

**చింతలపూడి, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):**




పామాయిలు గెలలు కోస్తూ విద్యుత్ షాక్ తో చనిపోతే అధికారులు, ప్రభుత్వం స్పందించరా?అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పామాయిల్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పి. రామకృష్ణ అన్నారు. ఆదివారం చింతలపూడి మండలం వెంకటాపురం, కొణిజర్ల వెంకటాద్రిగూడెం, సీతానగరం, మరో ఐదు గ్రామాలు నుండి 150 మంది పామాయిల్ కార్మికులు వెంకటాపురం గ్రామంలో జరిగిన మండల స్థాయి సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సు కు మండల నాయకుల వర్మ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో వెంకటాపురం గ్రామ సర్పంచ్ మాదాసు శ్రీను హాజరైనారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో పామాయిల్ కార్మికుల పరిస్థితి దినదినగండంగా ఉందని అన్నారు. పామాయిల్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యానవన శాఖ, కార్మిక శాఖ మరియు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి పామాయిల్ కార్మికులు బల్పశు లవుతున్నారని మండిపడ్డారు. ప్రమాదాల్లో చనిపోయిన పామాయిల్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఈ రెండు నెలల కాలంలోనే సుమారు 5మంది పామాయిల్ కార్మికులు విద్యుత్ షాక్ తగలే చనిపోయిన జిల్లా అధికారులు ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం, సీతానగరం టీ నర్సాపురం మండలం బొర్రంపాలెం, జెగ్గవరం జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం జీలుగుమిల్లి మండలం స్వర్ణవారిగూడెం గ్రామాల్లో పామాయిల్ కార్మికులు విద్యుత్ షాక్ తగిలి చనిపోతే వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై లేదా అని ప్రశ్నించారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే,ఎంపీ కనీసం నోరు మెదకపోవడం సిగ్గుచేటు అన్నారు. పామాయిల్ కార్మికుల్ని మనుషులుగా కూడా చూడకపోవడం దుర్మార్గపు చర్యని మండిపడ్డారు. పామాయిల్ కార్మికులు తలుచుకుంటే ఒకరోజు సమ్మె చేస్తే ఈ జిల్లాలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీలు నడుస్తాయా అని ప్రశ్నించారు. పేదల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న అధికారులు తీరుపై జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోరని మండ్డిపడ్డారు. రైతులు రోడ్డెక్కితే స్పందించే ఎంపీ గారు కార్మికులు రోడ్డు ఎక్కి గొడవ చేసిన కనీసం కనబడట్లేదా అని ప్రశ్నించారు. జిల్లా అధికారుల కనుసనల్లోనే పామాయిల్ ధరలు నిర్ణయిస్తుంటే పామాయిల్ తోటల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు చట్టాలను ఎందుకు అమలు చేయడం లేదని మండిపడ్డారు. జీవో నెంబర్ 73 ను అమలు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయించడంలో రాష్ట్ర ప్రభుత్వం,అధికారులు వైఫల్యం చెందారని విమర్శించారు. పామాయిల్ తోటలో పనిచేస్తూ ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు లెక్కచేయకుండా పనిచేసే కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా ఏదని ప్రశ్నించారు ఇప్పటికే ఏలూరు జిల్లాలో సుమారు 15,000 మంది పామాయిల్ కార్మికులు మట్టలు గెలలు కోయడంతో పాటు లోడింగ్ అన్లోడింగ్ చేసే కార్మికులు ఉన్నారని తెలిపారు. వారు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోని సమస్యలను పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ 2న జిల్లాలో ఉన్న పామాయిల్ కార్మికుల జిల్లా సదస్సు, మహాసభ జంగారెడ్డిగూడెంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు నుండీ పామాయిల్ కార్మికులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో పామాయిల్ కార్మికుల యొక్క డిమాండ్స్, కనీస వేతనాలు, వారి హక్కులు, సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ రెండు తర్వాత కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. జీవరత్నం మాట్లాడుతూ పేదవాడి బ్రకతూ సెటిల్ మెంట్ తోనే ముగిసి పోవాలా అని ప్రశ్నించారు. వీళ్లకి కనీసంగా ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఇంకా ఎంత మంది కూలీలు చావులు విద్యుత్ శాఖ అధికారులు పొట్టన బెట్టుకుంటారని మండిపడ్డారు. పామాయిలు గెలలు కోస్తున్న కూలీలు చావులేనా?ఈ చావుల నివారణకు విద్యుత్ అధికారులు అవగాహనా కల్పించాలన్న ఆలోచన కూడా లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. దీనికి బలి అయిపోతున్న వారి కుటుంబాల అర్ధనాధాలు ఎవరికి చెప్పుకోవాలన్నారు. దీనిపైన ఉన్నత అధికారులు ఎందుకు స్పందించడం లేదో అర్ధం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సదస్సులో జిల్లా నాయకులు ఎం సత్యనారాయణ, శ్రీను, హరీష్, రమేష్, రాంబాబు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ హాజరైనారు. వీరితో పాటు మరో 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

## సత్యసాయి కార్మికులతో అధికారుల చర్యలు సమ్మె విరమణ

**పోలవరం, ఆగస్టు24(తెలుగు రాష్ట్రం విలేకరి):**



తమ జీతాల బకాయిల కోసం గత రెండు రోజుల క్రితం సమ్మె బాటపట్టిన కార్మికుల సమ్మె ఆదివారంతో ముగిసింది. ఆర్డబ్ల్యుఎస్ఇ జిల్లా పరిషత్ సిఇఒ సత్యసాయి మంచినీటి సరఫరా కాంట్రాక్టరు జిల్లా పరిషత్ చైర్మన్ సమక్షం లో జరిపిన చర్చలు ఫలించాయి. బుధవారం ఒక నెల జీతం మరొక వారం రోజుల్లో మరొక జీతం మూడవ వారంలో జిల్లా పరిషత్ నిధుల నుండి పూర్తిగా జీతాలు ఇవ్వడానికి జిల్లా పరిషత్ చైర్మన్ హామీ ఇవ్వడంతో సమ్మె విరమిస్తున్నట్లు సత్యసాయి కార్మికులు తెలిపారు. పే స్లిప్పులు, గుర్తింపు కార్డులు కార్మికులకు అందవలసిన ఎరియర్స్, మృతి చెందిన కార్మికుడు అంబటి వెంకన్నకు మట్టి ఖర్చులు ఆర్థిక సహాయం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారని సోమవారం నుండి నీటి విడుదల ప్రారంభం చేయనున్నట్లు సత్యసాయి కార్మికులు తెలిపారు. అధికారులతో జరిపిన చర్చలలో సత్యసాయి కార్మిక సంఘం మాజీ కార్యదర్శి సతీష్, అధ్యక్షులు జి శివసత్యన్నారాయణ, ఆచంట సత్యన్నారాయణ, పిల్లి వీరబాబు, బొంత ప్రసాద్, పోసిబాబు, ఎం శ్రీనివాసరావు, బాబు, భాస్కర్ పాల్గొన్నట్లు కార్మికులు తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

ఉభయ గోదావరి

https://epaper.teluguraastram.com

అమలాపురం ఆగస్టు 25, సోమవారం 2025



# ఆదివాసి ఉద్యోగి అనోజ్ కుమార్ మృతిపై విచారణ జరిపించాలి

## -ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్



**కూనవరం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూసం శ్రీను మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం చూచిరేవుల గూడెం గ్రామపంచాయతీలో వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న పండా అనోజ్ కుమార్( 42) గత నాలుగు రోజుల నుంచి జ్వరంతోనే బాధపడుతన్న వాటిని పట్టించుకోకుండా అధికారులు గోదావరి వరద విధులు వెయ్యడం వలన తీవ్రమైన పని ఒత్తిడి వలన మాత్రమే పండా అనోజ్ కుమార్ మృతి చెందారని దీనికి అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. విధులు కేటాయించిన పంచాయితీ ఆఫీస్ లోనే మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.ప్రభుత్వ ఉన్నత అధికారులు కిందిస్థాయి ఉద్యోగస్తులపైన తీవ్ర ఒత్తిడిని గురి చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని, విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల ఉద్యోగస్తుల పైన కూడా ప్రభుత్వ అధికారులు ఒత్తిడి లేకుండా సమన్వయంతో అధిక పని గంటలు లేకుండా డ్యూటీలు వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు. చనిపోయిన పాండా అనోజ్ కుమార్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు. తక్షణమే వారి కుటుంబానికి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వని కోరారు చేశారు.

# ఏయస్ డియస్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం



**వి.ఆర్.పురం, ఆగస్టు 24 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా వి.ఆర్.పురం మండలం గోదావరి వరద ముంపుకు గురైన వడ్డిగూడెం కాలనీ నుండి రేఖపల్లి గ్రామానికి తరలివచ్చిన కుటుంబాలకు ఏ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ నుండి చేయూత అందిస్తుంది. ఏ.ఎస్.డి.ఎస్ ఆధ్వర్యంలో శనివారం నాడు చింతూరు ఐటీడీఏ పిఓ శుభం నోఖ్వాల్ చేతుల మీదుగా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున వరద బాధితులకు ఇరవై నాలుగు కుటుంబాలకు టార్పాలిన్లు, దోమతెరలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ గాంధీ బాబు, తహశీల్దార్ సరస్వతి, ఎంపీపీ లక్ష్మి, రేఖపల్లి ఎంపిడివో ఇమ్మాన్యుయేల్, అలాగే ఏ.ఎస్.డి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు. సహాయాన్ని అందుకున్న బాధిత కుటుంబాలు సంస్థ, అధికారులు చూపిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అనోజ్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**కూనవరం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):** స్థానిక టేకులబోరులో ఆదివాసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. యూనియన్ సభ్యులైన సరియం అనిల్ కుమార్ మరియు మడివి రవితేజ లు మాట్లాడుతూ పండా అనోజ్ కుమార్ విధులు నిర్వహిస్తూ మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అతని ఆరోగ్యం సహకరించకపోయినా విధులు నిర్వర్తించాలని ప్రభుత్వం మరియు అధికారుల ఒత్తిడి కారణంగానే మృతి కి కారణమని ఆరోపించారు. ఇది ఏమైనాప్పటికీ విధి నిర్వహణలో చనిపోయినటువంటి ఉద్యోగి కుటుంబానికి తగు న్యాయం చేసే విధంగా వారింట్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చే విధంగా వారికి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్లని ఇన్సూరెన్స్ లని ప్రభుత్వ సాయాన్ని అందించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. ప్రతి ఏటా వరదలు ముంచి ఎత్తుతున్న వరదలకు ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోక పోవడం వలన స్థానిక కింది స్థాయి అధికారులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు అని వారు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం విషయంలో ప్రభుత్వాల వైఖరి కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమావేశం లో ఆదివాసీ ఎంప్లాయిస్ జితేంద్ర, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి

## ఎస్ఐ జయబాబు



**టీ నర్సాపురం, ఆగస్టు 24 (తెలుగు రాష్ట్రం విలేకరి):** పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులకు ఎస్సై జయ బాబు మాట్లాడుతూ వినాయక మండపాల దగ్గర తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారి మంచి అనుమతులు తీసుకోవాలని ఫైర్ స్టేషన్ అధికారులు నుంచి విద్యుత్ అధికారులకు నుంచి గ్రామ సచివాలయాల్లో సెక్రెటరీ పర్మిషన్ తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలిగే స్థలాల్లో కాకుండా గ్రామంలో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని యువత బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మైక్ ఉపయోగించాలని, చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలగకుండా మహిళలకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని మండపాల దగ్గర అసభ్యకరమైన ప్రదర్శనలు చేయకూడదని ఊరేగింపుల్లో మద్యం సేవించకూడదని డీజేలు లేకుండా ఊరేగింపులు చేయాలని ఎస్సై జయ బాబు తెలిపారు.

# ఎమ్మెల్యే సత్య ప్రభను మర్యాదపూర్వకంగా కలిసిన కత్తిపూడి సత్రం చైర్మన్



**రౌతులపూడి, ఆగస్టు 24(తెలుగురాష్ట్రం విలేకరి):** కత్తిపూడిలో ఉన్న శ్రీ రాజా ఉత్సవాయి బుజ్జి సీతయ్యమ్మ జగపతి బహదూర్ మహారాణి సత్రం పాలకవర్గం నూతన చైర్మన్ గా తనకు అవకాశం ఇచ్చినందుకు రౌతులపూడి మండలం బలరాంపురం గ్రామం సోమరౌతు చంద్రమౌళి ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజాను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజాను నూతన చైర్మన్ గా నియమితులు కాబడిన చంద్రమౌళి కలసి గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. రౌతులపూడి మండల పరిషత్ అధ్యక్షురాలు గంటిమళ్ల రాజ్యలక్ష్మి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మహిళా సాంబశివరావు, రౌతులపూడి మాజీ ఎం పి పి. ఇటంశెట్టి సూర్య భాస్కరరావు, ఎన్ ఎన్ పట్నం మాజీ సర్పంచ్ లాలం అప్పలనాయుడు, గుమ్మరేగుల తెలుగుదేశం పార్టీ నాయకులు పసగడుగుల రమణ మరియు పెద్ద సంఖ్యలో ఎన్. డి. ఎ., కూటమి శ్రేణులు, సత్రం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా జనార్ధన స్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణస్వీకారం

## ప్రమాణస్వీకారం చేయించిన కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్



**ఆలమూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):** నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అతిరథ, మహారథుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఈ ప్రమాణస్వీకారానికి హాజరై కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ చైర్మన్ గా బైరిశెట్టి రాంబాబు, సభ్యులుగా బొబ్బా రాంబాబు, అయినవిల్లి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, కట్టా శ్రీనివాస్, కొప్పాడి జయరాజు, ద్విభాష్యం సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, దారా దుర్గాభవాని, సబ్బవరపు రామాయమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఋ

# సమస్యలు పరిష్కరించాలని వినతి



**ఏలూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న మెయింటెనెన్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు వారి సమస్యలపై రెండు రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు ఈరోజు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ గారిని కలసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంలో చైర్‌పర్సన్ గారు వెంటనే స్పందిస్తూ, ZP CEO శ్రీహరి, RWS SE జి.త్రినాద్‌బాబు సమక్షంలో యూనియన్ సభ్యులకు హామీ ఇచ్చారు. రెండు రోజులలోపుగా జిల్లా పరిషత్ నిధుల ద్వారా ఒక నెల జీతం చెల్లిస్తాము, మిగిలిన పెండింగ్ జీతాలను 15 రోజులలో చెల్లించేందుకు కృషి చేస్తాం అని తెలిపారు. అదేవిధంగా, చైర్‌పర్సన్ గారు యూనియన్‌లో ఉన్న అన్ని కార్మికులకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాము అని స్పష్టం చేశారు. జిల్లా పరిషత్, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత







**ఏలూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** బాల్య వివాహాలు ఒక్క కేసు నమోదు కాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు అన్నారు ... :రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం వెన్నవెళ్ళవారి పేటలో ఆదివారం బాల్య వివాహాలు- గర్భధారణ వల్ల కలిగే నష్టాలుపైన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ మహిళలకు18 ఏళ్లు,పురుషులకు 21 ఏళ్లు నిండిన తరువాత మాత్రమే వివాహాలు జరిపించాలని అన్నారు. బాల్యదశలో వివాహాలు జరిపించడం వల్ల బాలికలకు ఆరోగ్య సమస్యలు సంభవించడమే కాకుండా కొన్ని పరిస్థితుల్లో తల్లి,బిడ్డ మరణాల సంభవిస్తున్నాయని అన్నారు.18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే మహిళలు పూర్తి ఆరోగ్యంగా ఉంటారని,పుట్టిన బిడ్డ కూడా ఆరోగ్యకరంగా ఉంటుంది, కావున వివాహ వయసు దాటిన తర్వాత మాత్రమే వివాహాలు జరిపించాలని సూచించారు. ఏటువంటి న్యాయ సహాయం కావలసి ఉన్నను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలను కాని 15100 కాని సంప్రదించవచ్చునని తెలిపారు. ఐటిడిఏ పివో కె.రాములు నాయక్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన వారికి మంచి చెడులు పైన అవగాహన ఉంటుందని ప్రతి పౌరులు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. విద్య లేకపోవడం వల్ల బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను తెలుసు కోలేరని,కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత చదువులు నేర్పించాలని తద్వారా బాల్య వివాహాలను అరికట్టవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డెమో డాక్టరు శ్రీమతి దీపిక, సిడబ్ల్యుసి ఇన్చార్జి చైర్మన్ పి.వెంకటేశ్వర రావు, మాస్టరు ట్రైనీ పి.రత్నరాజు, ఏలూరు గిరిజనుల సంఘ ప్రెసిడెంటు కృష్ణ నాయక్, సోషల్ వర్కరు యం.అజయ్ బాబు, 59వ సచివాలయ అడ్మిన్ మనోజ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రవికుమార్‌కు ఘన స్వాగతం పలికిన చింతమనేని



**దెందులూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** "ఏలూరు జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం కలపర్రు టోల్ ప్లాజా వద్ద పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయ స్వాగతం పలికిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్.

# ఏలూరు తూర్పువీధి గంగానమ్మ అమ్మవార్ల జాతరకు రంగం సిద్ధం



**ఏలూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** 150 ఏళ్ల చరిత్ర కలిగిన ఏలూరులోని తూర్పు వీధి శ్రీ గంగానమ్మ, శ్రీ మహలక్ష్మమ్మ, శ్రీ పోతురాజు బాబుల ఆలయంలో జరగనున్న అమ్మవార్ల జాతరకు అంతా సిద్ధమైంది ఆదివారం ఉదయం జాతర కమిటీ సభ్యులతో కలిసి "తూర్పువీధి శ్రీ గంగానమ్మ అమ్మవార్ల జాతర ఏ 2025 -26 పోస్టర్‌ను ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆవిష్కరించారు. అమ్మవార్ల జాతర సందర్భంగా జరిగే ముఖ్య ఘట్టాల తేదీలను ప్రకటించిన ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ది 31.10.2025 కార్తీక శుద్ధ దశమి శుక్రవారం ఉదయం 9 గంటల 59 నిమిషాలకు పందిరి రాట వేయుట ముడుపు కట్టుట జరుగును.., ది.23.11.2025 మార్గశిర శుద్ధ తదియ ఆదివారం ఉదయం 9:27 నిమిషాలకు అమ్మవార్లను భూమి మీద పాదం మోపే కార్యక్రమం నిర్వహించబడును.. ది 26.11.2025 మార్గశిర శుద్ధ సప్తమి బుధవారం రాత్రి 9 గంటల 29 నిమిషాలకు అమ్మవార్లను మేడలలో ప్రవేశపెట్టే కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడును.. ది.25.01.2026 మార్గసుద్ధ సప్తమి ఆదివారం ఉదయం 4గంటల 59 నిమిషాలకు అమ్మవారి జాతర చేయుటకు కుంభం పోయడం ప్రారంభమవుతుంది.. 26.01.2026 మార్గసుద్ధ సోమవారం ఉదయం 9గంటల 19 నిమిషాలకు అమ్మవార్లను మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో చిత్ర విచిత్ర వేషధారణలతో బాణాసంచా వెలుగులతో అత్యంత ఘనంగా సాంప్రదాయబద్ధంగా సాగనంపుతూ జాతర కార్యక్రమం నిర్వహించబడును వంశపారంపర్యముగా ఆలయ నిర్వహణను పర్యవేక్షిస్తున్న వంకినేని వారి కుటుంబం ఆధ్వర్యంలో అమ్మవార్ల జాతర ఏర్పాట్లకు ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు అమ్మవారి జాతర సందర్భంగా ఎలాంటి ఇతర శుభకార్యాలు ప్రజలు జరగకూడదు అనే నియమ నిబంధనల వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా, వేద పండితులతో చర్చించి అన్ని వర్గాల వారికి సహకరించేలా జాతర తేదీలను రూపొందించటంలో ముఖ్యపాత్ర పోషించిన ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ వంకినేని భాను ప్రకాష్ చౌదరి . జాతర ఘట్టంలో అత్యంత కీలకమైన కుంభం పోసే ఘట్టం మరియు అమ్మవార్లను సాగనంపే కార్యక్రమాలలో పాల్గొనటానికి ఇతర పట్టణాల నుంచి, జిల్లాల నుంచి, రాష్ట్రాల నుంచి దేశ విదేశాల నుంచి సైతం లక్షలాదిగా తరలిరానున్న భక్తులు - జాతరకు సందర్భంగా ఏలూరు ప్రజలు తమ ఇంటి ఆడపడుచును, బంధువులను ఇంటికి పిలిచి సాంప్రదాయబద్ధంగా ఆతిధ్యం ఇవ్వటం ఆనవాయితీగా వస్తుంది - జాతర సందర్భంగా నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో కోలాహలంగా మారనున్న ఏలూరు నగరం



# సివిల్ పోలీసు, ఏ.పిఎస్.పి అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్



**ఏలూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు వారి చే ఉమ్మడి ఏలూరు /పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో సివిల్ ( మహిళా/పురుష) పోలీసు, ఏ.పిఎస్.పి అభ్యర్థుల యొక్క సర్టిఫికెట్ వెర్ఫికేషన్ ఆఖరి రోజు 24.08.2025 వ తేది నాడు ఏలూరు జిల్లా అమీనా పేటలో ఉన్న సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రక్కన ఉన్న కళ్యాణ మండలం నిర్వహించిన సర్టిఫికెట్ వెర్ఫికేషన్ ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ ఎన్ సూర్య చంద్రరావు గారు ఆధ్వర్యములో నిర్వహించినారు ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు ఏ. పి.ఎస్. పి కి 139, సివిల్ మహిళా 56 పురుష 122 అభ్యర్థులు మొత్తం 317 మంది అభ్యర్థులు ఎంపిక ఉత్తర్వులు ఇవ్వగా ఇప్పటి వరకు ఏ. పి.ఎస్. పి కి 138 సివిల్ మహిళా 53, పురుష 120 అభ్యర్థులు హాజరై వారి యొక్క సర్టిఫికెట్ లను వెర్ఫికేషన్ ను నిర్వహించినట్లు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం అభ్యర్థులకు ఈనెల 25, 26, 28 మరియు 29 తేదీలలో వైద్య పరీక్షలను నిర్వహిస్తామని, ఈ సందర్భముగా ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐ.పి.యస్ గారు మాట్లాడుతూ ఎంపిక కాబడిన అభ్యర్థులు వైద్య పరీక్షల అనంతరం వివిధ ట్రైనింగ్ సెంటర్ లో ట్రైనింగ్ ఇస్తారు అని తెలియ చేసినారు. ఈ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఏ ఓ శ్రీ షేక్ మస్తాన్ గారు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం సిబ్బంది పశ్చిమగోదావరి జిల్లా కార్యాలయం సిబ్బంది తూర్పు గోదావరి జిల్లా కార్యాలయం సిబ్బంది నిర్వహించినారు

### భార్యపై మారణాయుధంతో
# దాడి చేసిన భర్త..

**తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి బాధితురాలు**
**హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన స్థానికులు**
**సంఘటన స్థలానికి చేరుకునీ విచారణ నిర్వహించిన ఎస్సై లక్ష్మీ భార్గవి**



**రాజమహేంద్రవరం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై ఆగ్రహానికి గురైన భర్త మారణాయుధంతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని మాటూరు గ్రామం బీసీ కాలనీలో జరిగింది. శనివారం అర్ధరాత్రి జరిగినట్లుగా తెలుస్తున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిల్లసూర్యనారాయణ ప్రైవేట్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవన సాగిస్తున్నారు. అరకొర ఆర్థిక సమస్యలు కుటుంబ భారంతో భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్ధలు నేపథ్యంలో శనివారం డ్రైవర్ విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన భర్త సూర్యనారాయణ(32) భార్య సాయి నాగలక్ష్మి(26) తో చిన్న సమస్యపై ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన సూర్యనారాయణ అందుబాటులో ఉన్న మారణాయుదంగా ఉన్నట్లుగా గుర్తించిన వస్తువుతో భార్యపై దాడికి దిగినట్లు, ఈ దాడిలో నాగలక్ష్మి మెడపై బలమైన ఘాట్లు పడి రక్తస్రావం కావడంతో బాధితురాలు కేకలు వేసుకుంటూ ఇంట్లో నుండి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవడంతో బయటికి వచ్చిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాగలక్ష్మి మెడపై బలమైన గాయం తో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. స్థానికులతో ఆదివారం ఉదయం మరోసారి పరిశీలన సందర్భంగా విచారణ నిర్వహించిన ఆమె నిందితునిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూర్యనారాయణ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉండగా ప్రస్తుతం నాగలక్ష్మి గర్భవతిగా ఉన్నట్లు సమాచారం. బాధితురాలు అమాయకురాలు గా అణుకువగా ఉంటుందని, సూర్యనారాయణ ఆమెపై గతంలో కూడా దాడి చేసి కొట్టినట్లు నమోదైన కేసు పోలీస్ రికార్డుల్లో ఉన్నట్లు ఈ సంఘటన అనంతరం గ్రామంలో పలు విధాలుగా చర్చించుకోవడం గమనార్హం.

# క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్



**రాజమహేంద్రవరం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తూర్పుగోదావరి జిల్లా, నార్త్ జోన్ పరిధిలో స్థానిక పోలీసులు క్రికెట్ బెట్టింగ్ ముఠాను గుట్టు రట్టు చేసి, 4 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై నార్త్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్ కోరుకొండ పోలీస్ స్టేషన్లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. తమకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు, కోరుకొండ మండలం, కాపవరం గ్రామంలో ఓ ఇంట్లో నిర్వహించిన దాడుల్లో బెట్టింగ్ ముఠా గుట్టు రట్టయింది. వీరి వద్దనుండి 8,40,000 నగదు, 8 చరవాణిలు, క్రికెట్ మ్యాచ్ తిలకించేందుకు ఉపయోగించే టీవీ, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. బెట్టింగ్ కి పాల్పడుతున్న ప్రధాన నిందితుడుగా గుర్తించిన విశాఖపట్నం కి చెందిన రాకేష్ పరారీలో ఉన్నాడని, త్వరలో ప్రధాన నిందితుడు రాకేష్ ను పట్టుకుంటామని తెలిపారు. బెట్టింగ్ కు పాల్పడిన గోసంశెట్టి వీరప్రసాద్, జాజుల బాలచక్రం, నల్లల లక్ష్మీ నరసయ్య, కొడతాల నానాజీలను రిమాండ్ కు తరలించనున్నట్లు డిఎస్పి తెలిపారు. బెట్టింగ్ రాయుళ్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన స్థానిక కోరుకొండ, సీతానగరం పోలీస్ సిబ్బందికి రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు మార్గాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, ఆన్లైన్ బెట్టింగ్ ల వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని, అటువంటి ఆన్లైన్ బెట్టింగ్ లు, జూద క్రీడలకు మధ్యతరగతి ప్రజల దూరంగా ఉండాలని డీఎస్పీ సూచించారు.

## కుటుంబ విలువలు తల్లిదండ్రుల గౌరవం పై విద్యార్థులకు అవగాహన



**ఏలూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కుటుంబం యొక్క ప్రాముఖ్యత అనే అంశాన్ని విద్యార్థులకు బాబురావు గారు తెలియజేశారు. కుటుంబం యొక్క విలువల గురించి మరియు తల్లిదండ్రులను ఏ విధంగా గౌరవించాలో వృద్ధులైన తాతమామలను ఎలా గౌరవించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు గారు, ప్రిన్సిపాల్ యోహాను బాబు, మణికుమార్ ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు

## బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కరపత్రం ఆవిష్కరణ



**ఏలూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

లింగపాలెం మండలం పాచానగరం గ్రామంలో అన్నపునేని శాంతారావుగారి ఆధ్వర్యంలో ఈరోజు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్నిక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగపాలెం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నపనేని శాంతారావు, చింతాలపూడి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కంభం విజయరాజు పాల్గొని బాబు షూరి మోసం గ్యారంటీ కరపత్రాన్ని ఆవిష్కరించారు తధానంతరం గ్రామంలో కటికనేని రఘుబాబు గారిని ఏకీగ్రీవంగా గ్రామ పార్టీ అధ్యక్షులుగా, మరియు కమిటీ సభ్యులు ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల వైఎస్సార్సీపీ యూత్ ప్రెసిడెంట్ చిదరాల ప్రసాదు, మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### అబద్ధాలతో అమరావతిపై
# వైసీపీ దుష్ప్రచారం
### మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు



**రాజమహేంద్రవరం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర రాజధాని అమరావతిపై వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారంపై మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అమరావతిని లేపడానికి, పొన్నూరును ముంచేశారంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన ఆరోపణలు నీటి మూటలు, నీటి మాటలని తేలిపోయాయని విమర్శించారు. గుంటూరు ఛానల్ హెడ్ రెగ్యులేటర్ మూసి ఉందా, తెరిచి ఉందా అంటే అంబటి ఎందుకు సమాధానం చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు. పొన్నూరుపైనే కాదు, ప్రకాశం బ్యారేజ్ గేట్లు పనిచేయడం లేదని, బెజవాడ మునిగిపోతుందని, కాపర్ డ్యాం కొట్టుకుపోతుందని, తుంగభద్ర గేట్లు లేవడం లేదంటూ నిత్యం అబద్ధాలు, అసత్యాలే వైసీపీ ప్రచారమని ధ్వజమెత్తారు. వైసీపీ మీడియా, సోషల్ మీడియా ప్రజల్లో భయాందోళనలు, అనుమానాలు రేకెత్తించడం అశాంతిని సృష్టించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని దుయ్యబట్టారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండదన్నట్లుగానే వైసీపీ నేతల మాటల్లో నిజాయితీ కూడా ఉండదని ఎద్దేవా చేశారు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు. ఇక ప్రభుత్వంపై బురదచల్లడం తగదని సూచించారు. సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకొని ముందుకు వెళ్తుంటే ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాల్సిన వైసీపీ మాత్రం బురదచల్లే ప్రయత్నం చేస్తుండడం తగదని పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ కార్యక్రమాలు సూపర్‌హిట్ కావడంతో వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏదో ఒక విధంగా బురదచల్లి రాజకీయ లబ్ధి పొందా లనుకునే వారికి ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారని, ఇదేవిధానం కొనసాగితే వారికి శాశ్వతంగా స్వస్తి చెబుతారన్నారు. వికలాంగుల పింఛన్ల వ్యవహారంలో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడాన్ని ఇప్పటికే అంతా గుర్తించారని, వారివి ఫేక్ అని తేలిపోయిందన్నారు. వర్షాలు వస్తే అమరావతి మునిగిపోయిందని, ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పిస్తే దానిపై కల్పితాలు అల్లారని, వారు ఏనాడయినా నిజం ప్రజలకు చెప్పారా అని ఆదిరెడ్డి అప్పారావు ప్రశ్నించారు.

## పాఠశాలకు ఛాంబర్ ట్రస్టు కంప్యూటర్,టేబుళ్ళు బహూకరణ



**రాజమహేంద్రవరం, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గౌతమ ఘాట్ లోని రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ అయిన చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు తమ ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక వి.ఎల్.పురం శ్యామలాంబ మోడల్ స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ అప్పర్ ప్రైమరీ స్కూలు విద్యార్థుల కోసం పాఠశాలకు రూ.75 వేలు విలువ చేసే ఆరు టేబుళ్ళు,ఆరు కుర్చీలు కంప్యూటర్, ప్రింటర్ బహూకరించారు. విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం స్కూలు వారి అభ్యర్థన మేరకు వీటిని ట్రస్టు ఉపాధ్యక్షులు యియ్యపు మురళీధర్,మద్దుల మురళీకృష్ణ,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి యలమర్తి వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు మండవల్లి వెంకటరాజు (రాజా), సభ్యులు శిఘాకొల్లి సీతారామాంజనేయులు తదితరుల చేతుల మీదుగా హెడ్మాస్టర్ పి.బుచ్చిబాబుకు అందచేశారు.కార్యక్రమంలో స్టాఫ్ కె.వి.మునీశ్వరరావు,ఎస్.వి.వి.లక్ష్మి,సిహెచ్ ఎస్.ఎస్.వి.భారతి,పి.ఎన్.కుమారి,కె.సువర్ణజ్యోతి,ఎ.సంధ్య,ఐ.అనిల్ కుమార్,స్కూలు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారని ట్రస్టు డైరెక్టర్ లక్కోజు వీరభద్రరావు (లక్కోజి) తెలియచేశారు.

# మానవత్వానికి ప్రతీక రక్తదానం


**మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మండలి చైర్మన్ మోషేన్ రాజు**



**భీమవరం : ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మానవత్వానికి ప్రతీక రక్తదానమని, ప్రతిఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం దానం చేయవచ్చునని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు), ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు అన్నారు. విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా సుంకర పద్దయ్య వీధిలోని బ్రహ్మకుమారిస్ ఓం శాంతి యోగ భవనంలో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ విలువైన రక్తాన్ని మనం సృష్టిం చలేమని, కేవలం దానం చేయడం ద్వారా మాత్రమే రక్త నిధి ఏర్పడుతుందన్నారు. 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని అన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మండలి చైర్మన్ మోషేన్ రాజు మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం చాలా విలువైనదని, రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామన్నారు. రక్తదానం చేయడం సామాజిక బాధ్యతని, ఒకరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణం నిలుపుతుందన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ సభ్యులు పాల్గొన్నారు.

### కామినేని శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ముదినేపల్లిలో
### వంగవీటి మోహన రంగా తనయుడు
# వంగవీటి రాధా పర్యటన



**ముదినేపల్లి, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఈరోజు గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ గారు వంగవీటి మోహన రంగా గారి తనయులు, మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధా గారితో కలిసి ముదినేపల్లి మండలం ఈడేపల్లి గ్రామములో విజయవాడ తూర్పు మాజీ శాసనసభ్యులు విజయవాడ బెబ్బులి బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా గారి నూతన విగ్రహాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదినేపల్లి సెంటర్ నందు వంగవీటి రంగా గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం ముదినేపల్లి సెంటర్ నుంచి సింగరాయపాలెం మీదుగా ఈడేపల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ గారు, మాజీ మంత్రివర్యులు పిన్నమనేని వెంకటేశ్వరరావు గారు, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు గారు మరియు %చీణూ% నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ప్రతిష్ఠను నిలబెడదాం..
## జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్









**ఏలూరు, ఆగస్టు 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పార్టీ నాయకులంతా ఐకమత్యంగా ఉంటూ, పార్టీ ప్రతిష్ఠను నిలబెట్టే విధంగా వ్యవహరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఏలూరు జిల్లా పార్లమెంట్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఏలూరులోని క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న గన్ని వీరాంజనేయులు గారు అందరినీ సమన్వయంతో నడిపించారనీ, అదేవిధంగా ఇప్పుడు ఎవరికి అవకాశం వచ్చినా, అందరం సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవితో పాటు, కొత్త కమిటీ ఏర్పాటు కోసం నాయకులు ఇచ్చిన పేర్లను హైకమాండ్ దృష్టికి తీసుకెళతామని, వీటిపై గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అంతిమ నిర్ణయం తీసుకుంటారని ఆ నిర్ణయాన్ని మనందరం గౌరవిద్దామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ?ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ అందరితోనూ సఖ్యతగా ఉంటూ, నిరంతరం ప్రజల్లో ఉంటూ, తన దృష్టికి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్న పుట్టా మహేష్ కుమార్ వంటి ఎంపీ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి దొరకటం ఇక్కడి ప్రజల, కార్యకర్తలు చేసుకున్న అదృష్టమని చెప్పారు. ఎటువంటి వివాదాలు లేకుండా, నిరంతరం జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే వ్యక్తి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.



?ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులుగా వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సి బుద్దా నాగజగదీశ్వరావులతో పాటు, జిల్లా మంత్రి కొలుసు పార్ధసారథి, జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావటంతో సమావేశం నిర్వహించిన హాలు కిక్కిరిసిపోయింది. మంత్రులు, ముఖ్యనేతల ప్రసంగాల అనంతరం.. జిల్లా అధ్యక్ష పదవితో పాటు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష, ఇతర పదవులకు పోటీ పడే నాయకులు పార్టీ పరిశీలకులను కలిసి తమ పేర్లను పరిశీలించాలని కోరుతూ దరఖాస్తులు ఇచ్చారు. వాటన్నింటినీ పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళతామని మంత్రి గొట్టిపాటి, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నేతలకు హామీ ఇచ్చారు.



# 102 సెంచరీలు, 3 ట్రిపుల్ సెంచరీలు..



చేతేశ్వర్ పుజారా తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. చేతేశ్వర్ పుజారా గురించి చెప్పాలంటే, అతన్ని ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాట్స్‌మన్ డాన్ బ్రాడ్‌మన్‌తో పోల్చవచ్చు. చేతేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్, దేశీయ క్రికెట్‌లో మొత్తం 102 సెంచరీలు చేశాడు. చేతేశ్వర్ పుజారా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కూడా మూడు ట్రిపుల్ సెంచరీలు చేశాడు. చేతేశ్వర్ పుజారా దాదాపు 13 సంవత్సరాలుగా భారత క్రికెట్‌కు ఎటువంటి వెలుగు లేకుండా తన అభిరుచి ఆధారంగా సేవలందించాడు.

### చతేశ్వర్ పుజారా మూడు ట్రిపుల్ సెంచరీలు..

భారత బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 3 ట్రిపుల్ సెంచరీలు సాధించాడు. చతేశ్వర్ పుజారా తొలిసారిగా 2008 నవంబర్‌లో ఒడిశాతో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో అజేయంగా 302 పరుగులు చేశాడు. ఆ తర్వాత, జనవరి 2013లో కర్ణాటకతో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో చతేశ్వర్ పుజారా 352 పరుగులు చేశాడు. అక్టోబర్ 2013లో వెస్టిండీస్-ఎతో జరిగిన ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో చతేశ్వర్ పుజారా అజేయంగా 306 పరుగులు చేశాడు.

### 102 సెంచరీలతో సంచలనం..

అంతర్జాతీయ క్రికెట్, దేశీయ క్రికెట్‌లో చతేశ్వర్ పుజారా మొత్తం 102 సెంచరీలు సాధించాడు. చతేశ్వర్ పుజారా భారత జట్టు తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 43.61 సగటుతో 7195 పరుగులు చేశాడు. చతేశ్వర్ పుజారా టెస్ట్ క్రికెట్‌లో 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో చతేశ్వర్ పుజారా అత్యుత్తమ స్కోరు 206 పరుగులు. చతేశ్వర్ పుజారా భారత జట్టు తరపున ఐదు వన్డేలు కూడా ఆడాడు. అందులో అతను 51 పరుగులు చేశాడు. చతేశ్వర్ పుజారా 278 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 51.82 సగటుతో 21301 పరుగులు చేశాడు. చతేశ్వర్ పుజారా ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 66 సెంచరీలు, 81 హాఫ్ సెంచరీలు చేశాడు. చతేశ్వర్ పుజారా 130 లిస్ట్-ఎ మ్యాచ్‌ల్లో 16 సెంచరీల సహాయంతో 5759 పరుగులు చేశాడు. ఇది కాకుండా, చతేశ్వర్ పుజారా 71 టీ20 మ్యాచ్‌ల్లో 1556 పరుగులు చేశాడు. ఇందులో 1 సెంచరీ, 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

### ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక ట్రిపుల్ సెంచరీలు..

ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక ట్రిపుల్ సెంచరీలు చేసిన ప్రపంచ రికార్డు ఆస్ట్రేలియా గొప్ప బ్యాట్స్‌మన్ సర్ డాన్ బ్రాడ్‌మాన్ పేరు మీద నమోదైంది. సర్ డాన్ బ్రాడ్‌మాన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధికంగా 6 ట్రిపుల్ సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాట్స్‌మన్ బిల్ పోన్స్‌ఫోర్డ్, ఇంగ్లాండ్ దిగ్గజ బ్యాట్స్‌మన్ వాలీ హామండ్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో చెరో 4 ట్రిపుల్ సెంచరీలు సాధించారు. ఇవే కాకుండా, బ్రియాన్ లారా, WG గ్రేస్, గ్రేమ్ హిక్, మైక్ హస్సీ, చతేశ్వర్ పుజారా, రవీంద్ర జడేజా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో చెరో 3 ట్రిపుల్ సెంచరీలు సాధించారు.

### అత్యధిక ట్రిపుల్ సెంచరీలు సాధించిన భారత టాప్ బ్యాటర్స్..

1. సర్ డాన్ బ్రాడ్‌మాన్ (ఆస్ట్రేలియా) - 6 ట్రిపుల్ సెంచరీలు
2. బిల్ పోన్స్‌ఫోర్డ్ (ఆస్ట్రేలియా) - 4 ట్రిపుల్ సెంచరీలు
3. వాలీ హామండ్ (ఇంగ్లాండ్) - 4 ట్రిపుల్ సెంచరీలు
4. బ్రియాన్ లారా (వెస్టిండీస్) - 3 ట్రిపుల్ సెంచరీలు
5. WG గ్రేస్ (ఇంగ్లాండ్) - 3 ట్రిపుల్ సెంచరీలు
6. గ్రేమ్ హిక్ (ఇంగ్లాండ్) - 3 ట్రిపుల్ సెంచరీలు
7. మైక్ హస్సీ (ఆస్ట్రేలియా) - 3 ట్రిపుల్ సెంచరీలు
8. చతేశ్వర్ పుజారా (భారతదేశం) - 3 ట్రిపుల్ సెంచరీలు
9. రవీంద్ర జడేజా (భారతదేశం) - 3 ట్రిపుల్ సెంచరీలు.

# చతేశ్వర్ పుజారా నెట్‌వర్త్ ఎంతో తెలుసా?

## టీమిండియా తరపున చివరి జీతం ఎంతంటే?

టీమిండియా వెటరన్ బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారా క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అయిన సంగతి తెలిసిందే. ఆగస్టు 24న ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా, పుజారా సంపాదన, టీమిండియా నుంచి ఆయన చివరి జీతం గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

భారత జట్టు సీనియర్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా ఆగస్టు 24న భారత క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్‌ల నుంచి రిటైర్ అయ్యాడు. చతేశ్వర్ పుజారా ఒకప్పుడు టీమిండియా టెస్ట్ ఫార్మాట్‌లో ముఖ్యమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచాడు. అయితే, గత రెండు సంవత్సరాలుగా అతను అంతర్జాతీయ క్రికెట్ ఆడటం



లేదు. ఈ భారత ఆటగాడు చాలా కాలంగా తన అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. కానీ, అతన్ని టెస్ట్ ఫార్మాట్‌లో జట్టులో చేర్చలేదు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, టీమ్ ఇండియాతో పుజారా చివరి జీతం ఎంత? అతని మొత్తం సంపాదన అంటే నికర విలువ ఎంతో ఇప్పుడు తెలుసుకుందాం..

### చతేశ్వర్ పుజారా ఎంత సంపాదిస్తాడు?

చతేశ్వర్ పుజారా చాలా చిన్న వయసులోనే చాలా డబ్బు సంపాదించడం మొదలుపెట్టాడు. పుజారా నెట్ వర్త్ దాదాపు రూ. 24 కోట్లు. అతని నెలవారీ ఆదాయం దాదాపు 15 లక్షలుగా ఉంది. అతను దేశీయ క్రికెట్ ఆడటం ద్వారా చాలా సంపాదిస్తున్నాడు. ఎందుకంటే, అతనికి 2 సంవత్సరాలు అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశం రాలేదు. అతను ఐపీఎల్‌లో కూడా ఏ జట్టులోనూ భాగం కాలేదు. ఇది కాకుండా, పుజారా ప్రకటనల ద్వారా కూడా సంపాదిస్తాడు. చతేశ్వర్ పుజారా ఇప్పటికే ఫాంటసీ దంగల్ వంటి బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లను పొందాడు.

### భారత్ తరపున చివరి టెస్ట్ మ్యాచ్ 2023లో..

ఈ అనుభవజ్ఞుడైన ఆటగాడు 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా తరపున తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. అప్పటి నుంచి అతనికి టీమిండియా తరపున ఆడే అవకాశం రాలేదు. ఈ మ్యాచ్‌లో, అతను మొదటి ఇన్నింగ్స్‌లో 14 పరుగులు చేయగా, రెండవ ఇన్నింగ్స్‌లో పుజారా 27 పరుగులు అందించాడు.

# 59 సిక్సర్లు, 129 ఫోర్లు.. 327 బంతుల్లో 1009 పరుగులు..

## 2 రోజులపాటు చితక్కొట్టిన టీమిండియా యంగ్ సెన్సేషన్

ఈ ఇన్నింగ్స్ లో 59 సిక్సర్లు, 129 ఫోర్లు బాదాడు. కేవలం 327 బంతుల్లోనే 1009 పరుగుల మార్కును చేరుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థి జట్టు 52 పరుగులకే ఆలౌట్ అయింది. అతని ఇన్నింగ్స్ ఆధారంగా ప్రణవ్ జట్టు 1382 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచింది.



క్రికెట్ ఆటలో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. అంతర్జాతీయ క్రికెట్‌లో అనేక రికార్డులు ఈ నిర్వచనానికి అద్దం పడుతున్నాయి. బ్రియాన్ లారా 400 పరుగులు లేదా డాన్ బ్రాడ్‌మాన్ ట్రిపుల్ సెంచరీ గురించి కాదు.. ఓ బ్యాట్స్‌మన్ చేసిన 1009 పరుగుల రికార్డు గురించి మాట్లాడుతున్నాం. ఈ రికార్డ్ నమ్మడానికి చాలా కష్టంగానే ఉంటుంది. ఈ అద్భుతం కేవలం 16 ఏళ్ల భారత యువ బ్యాట్స్‌మన్ చేయడం గమనార్హం. 1009 పరుగుల భారీ రికార్డు మైనర్ క్రికెట్‌లో జరిగింది. దీని గురించి ఎవరూ మాట్లాడరు. కానీ, ఈ భారీ రికార్డు గురించి తెలిస్తే కచ్చితంగా మాట్లాడుకోవాల్సిందే. 2016లో, ముంబైలోని భండారీ కప్‌లో, ఆర్య గురుకుల్, కేసీ గాంధీ ఇంగ్లీష్ స్కూల్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అద్భుత రికార్డు కనిపించింది. ఈ మ్యాచ్ తర్వాత 16 ఏళ్ల ప్రణవ్ ధనవాడే హీరోగా మారాడు.

### తొలి రోజు 652 నాటౌట్‌గా..

ఆర్య గురుకుల్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి కేవలం 31 పరుగులకే పరిమితమైంది. కానీ కె.సి. గాంధీ నేతృత్వంలోని ఇంగ్లీష్ జట్టు ఆటగాళ్ళు మైదానంలోకి వచ్చినప్పుడు, పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రణవ్ మ్యాచ్‌ను ఉత్కంఠభరితంగా ప్రారంభించి మొదటి రోజే 652 పరుగులు చేశాడు. ప్రణవ్ ఉత్కంఠభరితమైన ఇన్నింగ్స్ రెండవ రోజు కూడా కొనసాగింది. అతను 1009 పరుగులు చేశాడు. ఆ తర్వాత జట్టు స్కోరు 1465కి చేరుకుంది. కెప్టెన్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు.

### 59 సిక్సర్లు, 129 ఫోర్లు..

ప్రణవ్ తన ఇన్నింగ్స్ లో 59 సిక్సర్లు, 129 ఫోర్లు బాదాడు. కేవలం 327 బంతుల్లోనే 1009 పరుగుల మార్కును చేరుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థి జట్టు 52 పరుగులకే ఆలౌట్ అయింది. అతని ఇన్నింగ్స్ ఆధారంగా ప్రణవ్ జట్టు 1382 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచింది.

# అవమానమే కాదు.. 54 ఏళ్ల హిస్టరీలోనే అత్యంత చెత్త రికార్డ్..



ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 2-0 ఆధిక్యంలో ఉంది. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌ను 98 పరుగుల తేడాతో గెలుచుకున్న తర్వాత, దక్షిణాఫ్రికా ఇప్పుడు రెండవ మ్యాచ్‌లో 84 పరుగుల తేడాతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. ఈ ఓటములతో ఆస్ట్రేలియా జట్టు పేరిట చెత్త రికార్డ్ నమోదైంది.

ఆస్ట్రేలియా జట్టు వన్డే క్రికెట్ ఆడటం ప్రారంభించి 54 సంవత్సరాలు అయింది. ఈ యాభై నాలుగు సంవత్సరాలలో ఆసీస్ జట్టు ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తడబడటం ఇదే మొదటిసారి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అది కూడా వరుసగా నాలుగు మ్యాచ్‌లలో దారుణ పరిస్థితిని ఎదుర్కొంది.

ఆస్ట్రేలియా తమ సొంతగడ్డపై ఆడిన గత నాలుగు మ్యాచ్‌ల్లోనూ 200 కంటే తక్కువ పరుగులకే ఆలౌట్ అయింది. సొంతగడ్డపై జరిగిన చివరి నాలుగు వన్డే మ్యాచ్‌ల్లో ఓడిపోవడమే కాకుండా, ఒక్క మ్యాచ్‌లోనూ 200 పరుగులు కూడా సాధించలేకపోయింది.

గత 54 ఏళ్ల వన్డే చరిత్రలో, ఆస్ట్రేలియా వరుసగా నాలుగు మ్యాచ్‌లలో స్వదేశంలో 200 కంటే తక్కువ పరుగులకు ఆలౌట్ కాలేదు. కానీ పాకిస్తాన్, దక్షిణాఫ్రికా ఆసీస్‌ను పడగొట్టడంలో ఇదే మొదటిసారి.

ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను పాకిస్తాన్ 2-1 తేడాతో గెలుచుకుంది. ఆస్ట్రేలియాలో జరిగిన సిరీస్‌లోని రెండవ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు 163 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో వన్డేలో పాకిస్తాన్‌తో జరిగిన ఆస్ట్రేలియా కేవలం 140 పరుగులకే ఆలౌట్ అయింది.

ఈ సిరీస్ తర్వాత ఆస్ట్రేలియా ఇప్పుడు దక్షిణాఫ్రికాను ఎదుర్కొంటోంది. తొలి వన్డేలో ఆస్ట్రేలియాను 198 పరుగులకే ఆలౌట్ చేయడంలో దక్షిణాఫ్రికా బౌలర్లు విజయం సాధించారు. రెండో వన్డేలో ఆసీస్ 193 పరుగులకే ఆలౌట్ అయింది.

దీంతో, వన్డే క్రికెట్ చరిత్రలో తొలిసారిగా, ఆస్ట్రేలియా జట్టు స్వదేశంలో జరిగిన 4 వన్డేల్లో 200 పరుగులు చేయలేకపోయింది. అవమానకరమైన ఓటమిని చవిచూసింది. ఈ చెత్త పరాజయాలతో, స్వదేశీ పులులుగా పేరుగాంచిన ఆస్ట్రేలియా జట్టు తీవ్ర అవమానాన్ని చవిచూసింది.

# ఆసియా కప్ తర్వాత వైట్ జెర్సీలో టీమిండియా..



ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమవుతుంది. యుఎఇలో జరిగే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. సెప్టెంబర్ 28 వరకు కొనసాగే ఈ టోర్నమెంట్ తర్వాత, టీం ఇండియా టెస్ట్ సిరీస్‌కు సన్నద్ధమవుతుంది. ప్రత్యేకత ఏమిటంటే అది కూడా స్వదేశంలోనే జరుగుతుంది.

ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 28న జరుగుతుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అక్టోబర్ 2న ప్రారంభమవుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది. రెండవ టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10 నుంచి ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతుంది.

ఈ రెండు మ్యాచ్‌ల తర్వాత, టీం ఇండియా మరోసారి పరిమిత ఓవర్ల సిరీస్‌కు సిద్ధమవుతుంది. ఆస్ట్రేలియాతో జరిగే ఈ వైట్-బాల్ సిరీస్‌లో, భారత జట్టు మూడు వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌ల షెడ్యూల్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం..

### భారత ఆసియా కప్ పూర్తి షెడ్యూల్:

- భారత్ vs యుఏఈ - సెప్టెంబర్ 10 ఎ బుధవారం
- భారత్ vs పాకిస్తాన్ - సెప్టెంబర్ 14 ఎ ఆదివారం
- భారత్ vs ఒమన్ - సెప్టెంబర్ 19 ఎ శుక్రవారం

### ఆసియా కప్ సూపర్ 4 దశ షెడ్యూల్:

B1 vs B2 - 20 సెప్టెంబర్ ఎ శనివారం
A1 vs A2 - 21 సెప్టెంబర్ ఎ ఆదివారం
A2 vs B1 - 23 సెప్టెంబర్ ఎ మంగళవారం
A1 vs B2 - 24 సెప్టెంబర్ ఎ బుధవారం
A2 vs B2 - 25 సెప్టెంబర్ ఎ గురువారం
A1 vs B1 - 26 సెప్టెంబర్ ఎ శుక్రవారం
( భారత జట్టు A1 లేదా A2 అవుతుంది )

### ఇండియా vs వెస్టిండీస్ సిరీస్ షెడ్యూల్:

**అక్టోబర్ 2:** మొదటి టెస్ట్ మ్యాచ్ - నరేంద్ర మోడీ స్టేడియం, అహ్మదాబాద్

**అక్టోబర్ 10:** రెండవ టెస్ట్ మ్యాచ్ - అరుణ్ జైట్లీ స్టేడియం, ఢిల్లీ

### భారత్ vs ఆస్ట్రేలియా సిరీస్ షెడ్యూల్:

**అక్టోబర్ 19:** మొదటి వన్డే - పెర్త్ స్టేడియం, పెర్త్

**అక్టోబర్ 23:** రెండో వన్డే - అడిలైడ్ ఓవల్

**అక్టోబర్ 25:** మూడో వన్డే - సిడ్నీ క్రికెట్ గ్రౌండ్, సిడ్నీ

**అక్టోబర్ 29:** మొదటి టీ20ఐ మ్యాచ్ - మనుకా ఓవల్, కాన్‌బెర్రా

**అక్టోబర్ 31 :** రెండవ టీ20ఐ మ్యాచ్ - మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్

**నవంబర్ 2:** మూడో టీ20ఐ మ్యాచ్ - బెల్లెరివ్ ఓవల్, హెూబర్ట్

**నవంబర్ 6:** నాల్గవ టీ20ఐ మ్యాచ్ - గోల్డ్ కోస్ట్ స్టేడియం, కర్రారా

**నవంబర్ 8:** ఐదవ టీ20ఐ మ్యాచ్ - ది గబ్బా, బ్రిస్బేన్.



# 'పరమ్ సుందరి'లో తన పాత్రపై విమర్శలు...

**జాన్వీ కపూర్ స్పందన**
**'పరమ్ సుందరి'లో మలయాళీ పాత్రపై జాన్వీకి విమర్శలు**
**ఉత్తరాది నటిని ఎందుకు ఎంచుకున్నారని నెటిజన్ల ప్రశ్న**
**ట్రోల్స్‌పై స్పందించిన బాలీవుడ్ అందాల భామ**
**మా అమ్మ శ్రీదేవి కూడా మలయాళీ కాదన్న జాన్వీ**
**కేరళ సంస్కృతికి నేను పెద్ద అభిమానినని వెల్లడి**
**ఈ నెల 29న రానున్న సినిమా**

బాలీవుడ్ యువ నటి జాన్వీ కపూర్ తన తాజా చిత్రం 'పరమ్ సుందరి' విషయంలో ఎదురవుతున్న విమర్శలపై స్పందించారు. కేరళ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో మలయాళీ యువతి పాత్రలో ఉత్తరాదికి చెందిన జాన్వీ నటించడంపై సోషల్ మీడియాలో కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రోల్స్‌కు ఆమె తనదైన శైలిలో సమాధానమిచ్చారు. ఈ క్రమంలో తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని గుర్తుచేసుకున్నారు.'పరమ్ సుందరి' సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జాన్వీ, "నేను మలయాళీ అమ్మాయిని కాదన్నది నిజమే. కానీ మా అమ్మ శ్రీదేవి కూడా మలయాళీ కాదు. అయినప్పటికీ ఆమె దక్షిణాది చిత్రాల్లో ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారు. నాకు కేరళ సంస్కృతి అంటే ఎంతో ఇష్టం, మలయాళ సినిమాలకు నేను పెద్ద అభిమానిని" అని తెలిపారు. ఈ సినిమాలో తాను కేవలం మలయాళీగానే కాకుండా, తమిళ యువతిగా కూడా కనిపిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఇది కేవలం వినోదం కోసం తీసిన చిత్రమని, ఇందులో భాగం కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఇటీవల విడుదలైన 'పరమ్ సుందరి' ట్రైలర్ తర్వాత జాన్వీపై విమర్శలు మొదలయ్యాయి. "మలయాళ నటీమణులు అందుబాటులో లేరా?" అంటూ గాయని పవిత్రా మేనన్‌తో సహా పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే జాన్వీ ఈ వ్యాఖ్యలు చేశారు. తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా కథానాయకుడిగా నటిస్తున్నారు. కేరళకు చెందిన సుందరి దామోదరం పిళ్లై (జాన్వీ), ఢిల్లీకి చెందిన పరమ్ సచ్‌దేవ్ (సిద్ధార్థ్) మధ్య సాగే ప్రేమకథే ఈ సినిమా. ఆగస్టు 29న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ట్రైలర్‌లో జాన్వీ చెప్పిన "కేరళ.. మలయాళం మోహన్ లాల్, తమిళనాడు.. తమిళ్ రజనీకాంత్, ఆంధ్ర.. తెలుగు అల్లు అర్జున్" అనే డైలాగ్ బాగా ప్రాచుర్యం పొందింది.

## బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం..

## తొలి భారతీయ నటుడిగా రికార్డ్

**హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ఈ పురస్కారం**
**వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు**
**ఈ ఘనత అందుకున్న తొలి భారతీయ నటుడిగా రికార్డ్**
**ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఘన సన్మాన కార్యక్రమం**





నటసింహం నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు. యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మా నాన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు: నారా బ్రాహ్మణి**

ఈ అద్భుతమైన ఘనత పట్ల ఆయన కుమార్తె, ప్రముఖ వ్యాపారవేత్త నారా బ్రాహ్మణి సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ చారిత్రక సందర్భంపై స్పందించిన నారా బ్రాహ్మణి, తన తండ్రిని మనస్ఫూర్తిగా అభినందించారు. "మా నాన్నగారు నందమూరి బాలకృష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు. 50 ఏళ్లుగా కథానాయకుడిగా కొనసాగడం అనేది ఓ అద్భుతమైన ఘనత. ఇప్పుడు ఈ ప్రయాణానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది" అని ఆమె పేర్కొన్నారు. బాలకృష్ణ కేవలం నటుడిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎంతో ఉన్నతమైన వారని బ్రాహ్మణి కొనియాడారు. "మీరు నిజంగా ఓ అసామాన్య శక్తి. తెరపై మీరు ఒక ఐకాన్ అయితే, బయట కరుణామయుడైన నాయకుడు. మీ అద్భుతమైన ప్రయాణానికి ఇలాంటి ప్రపంచ స్థాయి గుర్తింపు రావడం చాలా గర్వంగా ఉంది. మీరు మా గర్వకారణం, మా హీరో" అంటూ తన తండ్రిపై ప్రశంసల వర్షం కురిపించారు. దాదాపు అర్ధ శతాబ్దం పాటు ఒకే రంగంలో, అదీ కథానాయకుడిగా అగ్రస్థానంలో కొనసాగడం భారతీయ చిత్ర పరిశ్రమలోనే అత్యంత అరుదైన విషయం. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సాధించిన ఈ రికార్డు ఆయన అభిమానులకు, తెలుగు సినీ ప్రేమికులకు పండుగ వాతావరణాన్ని తెచ్చిపెట్టింది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు బాలకృష్ణకు అభినందనలు తెలుపుతున్నారు.

## 26న "ది గర్ల్ ఫ్రెండ్" నుంచి లిరికల్ సాంగ్ విడుదల

**నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి సెకండ్ సింగిల్ అనౌన్స్ మెంట్ చేశారు. 'ఏం జరుగుతోందిశ్రా%' లిరికల్ సాంగ్ ను ఈ నెల 26న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా, చిన్మయి పాడారు. ఫీల్ గుడ్ లవ్ సాంగ్ గా 'ఏం జరుగుతోందిశ్రా%' రూపొందించారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు**






## తన ఫిట్ నెస్ రహస్యం వెల్లడించిన శిల్పా శెట్టి

**యాభై ఏళ్లు దాటినా యంగ్ గా కనిపించడానికి**
**ఆహారపుటలవాట్లే కారణమట**
**నిద్రలేచిన వెంటనే ఒక గ్లాస్ గోరువెచ్చని నీరు**
**సీజనల్ ఫ్రూట్స్, బాదం పాలలో**
**ఫ్రూట్స్ ముక్కలతో బ్రేక్ ఫాస్ట్**

యాభై ఏళ్లు దాటినా ఇప్పటికీ స్లిమ్ గా, ఆరోగ్యంగా కనిపించడం వెనకున్న రహస్యాన్ని నటి శిల్పాశెట్టి తాజాగా వెల్లడించారు. ఆహారపుటలవాట్లే ప్రధాన కారణమని తెలిపారు. బరువు తగ్గాలనే ఉద్దేశంతో చాలామంది బ్రేక్ ఫాస్ట్ మానేస్తారు కానీ తానా తప్పు చేయనని శిల్పా వివరించారు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిని తాగడంతో తన దినచర్య మొదలవుతుందని తెలిపారు. ఆ తర్వాత కాసేపటికి నాలుగు చుక్కల నోనీ జ్యూస్ తీసుకుంటానని చెప్పారు. ఆపై టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెతో ఆయిల్ పుల్లింగ్ తప్పనిసరి అని వివరించారు. బ్రేక్‌ఫాస్ట్ లో సీజనల్ ఫ్రూట్స్, బాదం పాలు, మ్యూజ్లీ,ఉడికించిన గుడ్లు, మధ్యాహ్న భోజనంలో నెయ్యి తప్పనిసరని శిల్పాశెట్టి వివరించారు. అయితే, తాను పాటించే ఆహార అలవాట్లు అందరికీ సరిపడకపోవచ్చని హెచ్చరిస్తూ.. వైద్యుల సలహాతోనే డైట్, ఫిట్‌నెస్ రొటీన్ మార్చుకోవాలని సూచించారు.



## అందువల్లే నేను నటిగా ఎదగగలిగాను : రెజీనా

**కథ చెప్పే విధానానికి ఎప్పటికీ కాలం చెల్లదు అన్న రెజీనా**
**కళాకారులుగా ఎప్పటికప్పుడు కొత్తగా మారాలని వ్యాఖ్య**
**మధుర్ భండార్కర్ 'ది వైవ్స్' చిత్రంలో కీలక పాత్ర**
**బాలీవుడ్ స్టార్ హీరోల భార్యల జీవితాల వెనుక కథతో సినిమా**
**తమిళంలో 'మూకుత్తి అమ్మన్ 2' చేస్తున్నట్లు వెల్లడి**
**త్వరలో మరో తెలుగు-తమిళ ద్విభాషా ప్రాజెక్ట్**

గత 20 ఏళ్ల తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ప్రముఖ నటి రెజీనా కసాండ్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఇన్ని భాషల్లో విభిన్నమైన అవకాశాలు రావడం నా అదృష్టం. వెనక్కి తిరిగి చూసుకుంటే ఎంతో సంతోషంగా ఉంది. మొదట్లో నాకు సరైన మార్గదర్శకులు ఎవరూ లేరు. ఎన్నో సందేహాలు, సవాళ్లు ఎదుర్కొన్నాను. కానీ, సొంతంగా ఒక్కో విషయం నేర్చుకున్నా. నటిగా అన్ని రకాల పాత్రలు చేయాలన్నదే నా కోరిక. నన్ను ఒకే రకమైన పాత్రలకు పరిమితం చేయకపోవడం వల్లే నటిగా ఎదగగలిగాను" అని రెజీనా వివరించారు. ఇక, కథ చెప్పే విధానం నిరంతరం అభివృద్ధి చెందే ఒక కళ అని, దానికి ఎప్పటికీ కాలం చెల్లదని ప్రముఖ నటి రెజీనా కసాండ్రా అభిప్రాయపడ్డారు. కాలానికి అనుగుణంగా రాణించాలంటే కళాకారులు తమను తాము నిరంతరం కొత్తగా ఆవిష్కరించుకోవడం ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. ప్రస్తుతం 'ది వైవ్స్' అనే హిందీ సినిమా షఉటింగ్‌లో పాల్గొంటున్న ఆమె, ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ తన కెరీర్, రాబోయే ప్రాజెక్టుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ప్రముఖ దర్శకుడు మధుర్ భండార్కర్ తెరకెక్కిస్తున్న 'ది వైవ్స్' చిత్రంలో రెజీనా ఒక ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోల భార్యల జీవితాల్లోని గ్లామర్‌తో పాటు, వారి కష్టాలు, తెర వెనుక వాస్తవాలను ఆవిష్కరించే కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే ఈ సినిమా మొదటి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్రంలో రెజీనాతో పాటు మౌనీ రాయ్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీమణులు కూడా నటిస్తున్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న ఇతర ప్రాజెక్టుల గురించి కూడా రెజీనా ప్రస్తావించారు. తమిళంలో 'మూకుత్తి అమ్మన్ 2' సినిమా చేస్తున్నానని, దాంతో పాటు త్వరలోనే ఒక తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం కూడా మొదలుకానుందని, ఆ ప్రాజెక్ట్ కోసం తాను ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని తెలిపారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339